ప్రజాశక్తి
శనివారం 18 ఫిబ్రవరి 2023 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల



నీట మునిగిన వరి ఓదెలు (ఫైల్)

నష్టపరిహారం కోసం ఎదురు చూపు

- మాండోస్ తుఫాన్‌తో లక్ష ఎకరాల్లో పంట నష్టం
- రెండునెలలుగా అందని పరిహారం
- ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

గతేడాది డిసెంబరులో సంభవించిన మాండోస్ తుఫాను కారణంగా ప్రకాశం, బాపట్ల జిల్లాల రైతులు చేతికి అందివచ్చే దశలో పంటలు నష్టపోయారు. జిల్లా వ్యవసాయశాఖ తుది అంచనాల ప్రకారం ప్రకాశం జిల్లాలో 25,259 వేల హెక్టార్లలో వివిధ పంటలకు నష్టం వాటిల్లింది. పొగాకు, మినుము,వరి పంటలు సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. బాపట్ల జిల్లాలో 276 గ్రామాల్లో వరి, వేరుశనగ, మినుము, పొగాకు సాగు చేసిన రైతులు 47,063 ఎకరాల్లో పంటలను నష్టపోయారు. అందులో 45 వేల ఎకరాల్లో వరి పంటకు ▶ 2లో



కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న ఎపిడబ్ల్యుజెఫ్ నాయకులు, జర్నలిస్టులు

మీడియా సంస్థలపై దాడులు సరికాదు

కలెక్టరేట్ వద్ద ఎపిడబ్ల్యుజెఫ్ జిల్లా కమిటీ ధర్నా

పేజీ 8

పకడ్బందీగా ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ

- పట్టభద్రులకు 98, టీచర్లకు 40 పోలింగ్ కేంద్రాలు
- నోడల్ అధికారులు నియామకం
- కలెక్టర్ దినేష్ కుమార్



మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్ కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దినేష్ కుమార్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తీసుకుంటున్న చర్యల గురించి కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఎస్‌పి మల్లిక గర్గ్‌తో కలిసి కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 16న నోటిఫికేషన్ వచ్చినట్లు తెలిపారు. నామినేషన్ల దాఖలుకు 23 వరకూ అవకాశం ఉందన్నారు. 24న నామినేషన్ల పరిశీలన ఉంటుందన్నారు. నామినేషన్ల ఉపసంహరణకు 27 వరకూ అవకాశం ఉందని తెలిపారు. మార్చి 13 ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ పోలింగ్ ఉంటుందన్నారు. మార్చి 16న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ మార్చి 21తో ముగుస్తుందన్నారు. ఎన్నికల కోసం జిల్లాలో పట్టభద్రుల నియోజకవర్గంలో 98, ఉపాధ్యాయుల నియోజకవర్గంలో 40 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి మార్కాపురం డివిజన్‌లో 28, కనిగిరి డివిజన్‌లో 24, ఒంగోలు డివిజన్‌లో 46 చొప్పున పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయుల నియోజకవర్గానికి సంబంధించి మార్కాపురం డివిజన్‌లో 13, కనిగిరి డివిజన్‌లో 13, ఒంగోలు డివిజన్‌లో 14 చొప్పున పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్లలో 55,729 మంది పురుషులు, 26,455 మంది మహిళలు, ఐదుగురు థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గంలో 3,650 మంది పురుషులు, 2,062 మంది మహిళా ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల నిర్వహణ కోసం 3,500 బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. చిత్తూరు కలెక్టర్ రిటర్నింగ్ ఆఫీసర్‌గా, ప్రకాశం జిల్లా డిఆర్‌ఒ అసిస్టెంట్ రిట్నరింగ్ అధికారిగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎన్‌సిసి) పర్యవేక్షణ బాధ్యతలను సంయుక్త కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిషోర్‌కు అప్పగించామన్నారు. మరో 20 రకాల ఎన్నికల బాధ్యతల నిర్వహణ కోసం వివిధ విభాగాలకు చెందిన సీనియర్ అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించామన్నారు. మండలాల వారీగా కూడా ప్రత్యేక ఫ్లైయింగ్ స్క్వాడ్ బందాలను నియమించినట్లు తెలిపారు. కలెక్టరేట్‌లో 24 గంటలూ అందుబాటులో ఉండేలా ఈ నెల 9నుంచి 1077 మరియు 1950 టోల్ ఫ్రీ నంబర్లతో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల ప్రచారం కోసం అభ్యర్థులు చేసే ఖర్చును పరిశీలించడానికి 3 డివిజన్లలోనూ, జిల్లా కేంద్రంలోనూ ప్రత్యేక ఆడిట్ బందాలను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల సామగ్రి సజావుగా స్వీకరణ. తరలింపు కోసం రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను మార్కాపురం, కనిగిరి, ఒంగోలు డివిజన్ కేంద్రాలలో సబ్ కలెక్టర్ సేతు మాధవన్, సందీప్ కుమార్, విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామన్నారు. ఈ ఎన్నికల నిర్వహణ కోసం 213 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లను, 201 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు, 170 మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను మైక్రో అబ్జర్వర్లుగా, 22మందిని సెక్టర్/జోనల్ ఆఫీసర్లుగా నియమించామని కలెక్టర్ వివరించారు. వీరికి ఈ నెల 22 నుంచి మార్చి 6వ తేదీ వరకూ కేటగిరీల వారీగా శిక్షణ ఇచ్చేలా ప్రణాళిక రూపొందించామన్నారు. ఎన్నికల సామగ్రిని, సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తరలించడానికి 32 వాహనాలను, రిసెప్షన్ కేంద్రాల నుంచి బ్యాలెట్ బాక్స్‌లను ▶ 2లో

శింగరాయకొండలో ఇసుక దందా

- అర్ధరాత్రి సమయంలో ఇసుక తరలిస్తున్న వైసిపి నాయకులు
- మామూళ్ల మత్తులో అధికారులు
- ప్రభుత్వ ఆదాయానికి గండి



పాలేరు నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు

ప్రజాశక్తి -శింగరాయకొండ

శింగరాయకొండలో వైసిపి నాయకులు ఇసుక దందా నిర్వహిస్తున్నారు. కొందరు అధికార పార్టీ నాయకులుగా చలామణి అవుతూ అధికారులను అడ్డం పెట్టుకొని అర్ధరాత్రి ఇసుకను తరలిస్తున్నారు. కొందరు వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబుతో తిరుగుతూ తామంతా ఆయన్త్రీ అనుచరులమని చెప్పుకుంటూ అక్రమ ఇసుక వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఇసుక తరలింపును అడ్డుకోవాల్సిన అధికారులు నెలవారీ మామూళ్ల మత్తులో మునిగి పోయారు. ప్రతిరోజూ చీకటి పడినది మొదలు తెల్లవారు జాము వరకూ ట్రాక్టర్లు ద్వారా ఇసుక తరలిస్తున్న అధికారులు పట్టించుకోక పోవడం విశేషం. వైసిపి నాయకులు గత ఆరు నెలల కాలంలో సుమారు 53 ట్రాక్టర్లు కొనుగోలు చేశారు. పగలు సమయంలో ట్రాక్టర్లను ఇళ్ల వద్ద ఉంచుతున్నారు. రాత్రి సమయంలో జరుగుమల్లి మండల పరిధిలోని పాలేరు నది నుంచి ఇసుక తరలిస్తున్నారు. శింగరాయకొండ ట్రాక్టర్లతో పాటు జరుగుమల్లి టాక్టర్ల యజమానులు ఏకమై ఈ ఇసుక దందా సాగిస్తున్నారు. కలికివాయి నుంచి నందనవనం మీదుగా పాలేరు ఒడ్డుకు వెళ్లి బిట్రగుంట పంచాయతీ పరిధి, చింతలపాలెం గ్రామం నుంచి ఇసుకను తరలిస్తున్నారు. జెసిబిలు పెట్టి ▶ 2లో

పకడ్బందీగా ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి)

చిత్తూరులోని స్ట్రాంగ్ రూముకు తరలించడానికి 6 డిజిటి వ్యాన్లను సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఓటు వినియోగించుకునే విధానంపైనా ఓటర్లకు అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

44 సమస్య సమస్యాత్మక కేంద్రాలు గుర్తింపు : ఎస్‌పి

15 పోలింగ్ లొకేషన్లలో 44 కేంద్రాలను సమస్యాత్మకంగా గుర్తించామనిఎస్‌పి మలికగర్గ్ తెలిపారు. ఆయా కేంద్రల వద్ద ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా ముందస్తుగా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిక్కచ్చిగా అమలు చేయడానికి 38 టీములను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒకోక్క టీమ్‌లో తహశీల్దారు, ఎస్‌హెచ్‌ఒ, పోలీస్ సిబ్బంది ఉంటారన్నారు. ఎలక్షన్ నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నుంచి ఎంసిసి అమలులో ఉండటంతో అభ్యర్థులు కార్యకర్తలు, రాజకీయ సమావేశాలు, ర్యాలీలు, ప్రచారాలకు తప్పనిసరిగా ఎస్‌పిడిఒ నుంచి ముందస్తు అనుమతులు పొందాలన్నారు. అనుమతి లేకుండా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆమె స్పష్టం చేశారు. నాన్ బెయిలబుల్ వారెంట్‌ల కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ఎగ్జిక్యూట్ చేస్తామని, లైసెన్స్ గన్స్, వెపన్స్ ఉన్న వారి నుంచి వాటిని డిపాజిట్ చేయించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌ఒ బి.చినఓబులేసు, అధికారులు పాల్గొన్నారు.

నష్టపరిహారం కోసం ఎదురు చూపు

(మొదటి పేజీ తరువాయి)

నష్టం వాటిల్లింది. బాపట్ల జిల్లాలోని రేపల్లే, వేమూరు, బాపట్ల నియోజకవర్గాల పరిధిలో అధికంగా పంటలకు నష్టం వాటిల్లింది. బాపట్ల జిల్లాలో మాండోస్ తుఫానుకు ముందు రైతులు 30 వేల ఎకరాల్లో వరి పంట కోతలు కోసి ఓదెల మీద ఉంచారు. కొద్ది మంది రైతులు పొలాల్లోనే కుప్పలు వేసుకున్నారు. మూడు రోజుల పాటు దంచికొట్టిన వర్షాలకు వరి ఓదెలు పూర్తిగా నీట మునిగాయి. మరో 40 వేల ఎకరాల్లో కోతకు వచ్చిన వరి పైరు వర్షం, గాలులకు నేలకొరిగింది. పొలాల్లోని నీరు త్వరిత గతిన బయటకు వెళ్ళే అవకాశం లేకపోవడంతో పంట దెబ్బతింది. రైతుల లెక్కల ప్రకారం బాపట్ల జిల్లాలో 70 వేల ఎకరాల్లో వరి పంటకు నష్ట వాటిల్లింది. వ్యవసాయశాఖ అధికారుల తుది నివేదికలో నష్టాన్ని 47 వేల ఎకరాలకు పరిమితం చేశారు. ప్రకాశం జిల్లాలో 25,259 హెక్టార్లలో పంటనష్టం జరిగింది. 28,559 రైతులు నష్టపోయినట్లు అధికారులు తేల్చారు. ఈ మేరకు రూ. 25.50 కోట్ల పంట నష్ట పరిహారం కోసం ప్రభుత్వానికి నివేదిక పంపారు.

బాపట్ల జిల్లాలో 47,063 ఎకరాల్లో పంటలకు నష్టం జరిగినట్లు నివేదికలో పేర్కొన్న వ్యవసాయాధికారులు రూ.26 కోట్ల పంట నష్ట పరిహారం కోసం నివేదికలు పంపారు. ప్రకాశం,బాపట్ల జిల్లాల రైతులకు కలిపి మెత్తం రూ.51.50 కోట్ల పంట నష్ట పరిహారం అందించాల్సిఉంది.రైతులు పంటలు నష్టపోయి రెండు నెలలు గడుస్తున్నా నేటికీ ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం అందలేదు. వరి సాగు చేసిన రైతులు అత్యధికంగా పంటను నష్టపోయారు. కౌలు రైతులకు కోలుకోలేని రీతిలో నష్టం వాటిల్లింది. నీట మునిగిన పంటను రక్షించుకునేందుకు రైతులు ఆయిల్ ఇంజన్ల ద్వారా పొలాల్లోని నీటిని బయటకు పంపేందుకు, కూలీలను పెట్టి ఓదెలను ఒడ్డుకు చేర్చడం, అరబెట్టుకోవడం కోసం అదనపు ఖర్చు చేయాల్సి వచ్చింది. ప్రభుత్వం తడిచిన, రంగుమారిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ప్రకటించింది. అందుకు నిబంధనలు ఆంకటంగా మారాయి. ఫలితంగా రైతులు 75 కిలోల వరిధాన్యం బస్తాను రూ. 700 నుంచి రూ.1,000 తెగనమ్ముకున్నారు. పైరు నీట మునిగిన కారణంగా వరి గింజులు నేలపాలయ్యాయి. ఫలితంగా ఎకరానికి దిగుబడి 20 బస్తాలకే పడిపోయింది. నష్టపరిహారం అందితే రెండో పంట సాగు చేద్దామని రైతులు భావించారు. ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందలేదు. ఈనెలాఖరుకు రైతులకు నష్టపరిహారం అందుతుందని వ్యవసాయా ధికారులు చెబుతున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పంట నష్టపరిహారం రైతులకు అందే విషయంలో సందేహాలు ఉన్నాయి. భారీవర్షాల కారణంగా వరి,శనగ, పొగాకు, మిరప, మొక్కజొన్న, మినుము ఇతర వాణిజ్యపంటలు నష్టపోయిన తమకు పరిహారం అందజేసి ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

ప్రజాశక్తి-ఒంగోలు

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రకాశం జిల్లా రచయితల సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీ మంగళవారం మాతృభాషా దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నూనె అంకమ్మరావు, కుర్రా ప్రసాద్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోజు ఉదయం తెలుగు తల్లి, శ్రీకృష్ణ దేవరాయలు, అన్నమయ్య విగ్రహాలను పూలమాలలతో అలంకరిస్తామని పేర్కొన్నారు. సందర్భంగా జరిపే వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతుల్ని ఒంగోలులోని స్థానిక నారాయణ పబ్లిక్ స్కూల్ ఆవరణలో సాయంత్రం మూడు గంటలకు జరిగే సభలో అందజేస్తామని అన్నారు. అలాగే తెలుగు భాషకు తమవంతు కృషి చేస్తున్న నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీమతి సింహాద్రి జ్యోతిర్మయి, గుంటూరు సత్యనారాయణలను సత్కరించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, నరసం గౌరవాధ్యక్షురాలు శ్రీమతి తేళ్ల అరుణ, మిడసల మల్లికార్జునరావు, డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు, కనమాల రాఘవులు తదితరులు అతిథులుగా పాల్గొంటారని పేర్కొన్నారు.



ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఆర్థిక అక్షరాస్యత అందరికీ అవసరం

ప్రజాశక్తి-చీరాల

ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఆర్‌బిఐ ఎల్‌డిఒ నాగరాజు అన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు కొన్నిరోజులుగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం పట్టణంలోని ఆర్కే ఒరియంటల్ హైస్కూల్లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాగరాజుతోపాటు జిల్లా ఎల్‌ఎం కృష్ణనాయక్ తదితరులు మాట్లాడారు. ప్రతి విద్యార్థి మంచి ఆర్థిక ప్రవర్తన కలిగి ఉండాలని, అదేవిధంగా పొదుపు ఆర్థిక ప్రణాళికను బడ్జెట్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. డిజిటల్ పేమెంట్స్‌ను వివేకవంతంగా ఉపయోగించాలని తెలియజేశారు. బ్యాంకులో పొదుపు చేసుకోవటం వల్ల కలిగే ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కెనరా బ్యాంక్ మేనేజర్ లింగారావు, పాఠశాల ప్రిన్సిపాల్ అనిల్ కుమార్‌రెడ్డి, ఆర్థిక అక్షరాస్యత జిల్లా సమన్వయకర్త అశోక్, కౌన్సిలర్లు ప్రశాంత్, హేమంత్ కుమార్, ప్రసాద్, కళాజాతా బృందం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఈఓ నిరంజన్

చేతుల పరిశుభ్రతతో ఆరోగ్యం

ప్రజాశక్తి-బాపట్ల

ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థుల్లో చేతులు పరిశుభ్రతపై ప్రత్యేక అవగాహన కల్పించాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం డెటాల్ సంస్థ సౌజన్యంతో విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థుల్లో పరిశుభ్రతపై బాపట్ల జిల్లాలో ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుకు అవగాహన కార్యక్రమాన్ని బాపట్ల ఏబీఎం హైస్కూలు ఆవరణలో నిర్వహించారు. కార్యక్రమంలో బాపట్ల ఎంఈఓ నిరంజన్ మాట్లాడుతూ స్కూల్ విద్యార్థుల్లో పరిశుభ్రత సంస్కృతిని పెంపొందించే దిశగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యా బోధనపాటు పరిసరాలు విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతపై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు మూడు స్థాయిల్లో పరిశుభ్రతా విజ్ఞానం అందించడమే శిక్షణ ముఖ్యఉద్దేశమన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు తరచూ చేతులు కడుకోవడం వల్ల అనారోగ్యానికి గురికాకుండా విద్యార్థులకు ఆరోగ్యంగా ఉంటారన్నారు. జిల్లా సైన్స్ అధికారి ఎండి సాదిక్, ఏబీఎం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమతి, ఎస్‌బిసిసి జిల్లా కోఆర్డినేటర్ చైతన్య, కుమారి, ఖమృద్దీన్, జాకీర్, లక్ష్మీ, నళిని, జిల్లాలోఎంపిక చేసిన బాపట్ల, పర్చూరు, చీరాల, వేటపాలెం, చినగంజాం మండలాల పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శింగరాయకొండలో ఇసుక దందా

(మొదటి పేజీ తరువాయి)

మరి ఇసుక కొల్లగొడుతుంటే అధికారులు పట్టి పట్టనట్టుగా వ్యవ హరిస్తున్నారు. దీని వెనక భారీ ముడుపుల వ్యవహారమే ఉందని ప్రచారం జరుగుతోంది. జరుగుమల్లి నుంచి శింగరాయకొండకు ప్రతిరోజు 50 ట్రాక్టర్ల ఇసుక తరలిస్తుంటే రెవెన్యూ, పోలీస్ సెబ్ సిబ్బంది ఏం చేస్తురన్నారనేదిగా ప్రశ్నగా మారింది. వైసిపికి చెందిన కొందరు ప్రజా ప్రతినిధులను అడ్డుపెట్టుకొని శింగరాయకొండలో ఇసుక దందా నిర్వహిస్తున్నారు. కొందరు నాయకుల పేర్లను చెప్పుకుంటూ ఇసుక దందా సాగిస్తున్నారు. గత ఆరునెలుగా ఇసుక దందా జరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకున్న పాపానా పోలేదు.

ఒక్కొక్క ట్రాక్టర్ కు నెలకు రూ.30 వేలు

అక్రమ ఇసుక రవాణాపై అధికారులు స్పందించకపోవడం వెనక ట్రాక్టర్ యజమానులు భారీగా ముడుపులు చెల్లిస్తున్నట్లు సమాచారం. అధికారులకు ముడుపులు చెల్లిస్తున్నట్లు కొందరు వైసిపి నాయకులు బహిరంగంగా చెబుతున్నారు. ఒక్కొక్క ట్రాక్టర్ ద్వారా ప్రతిరోజూ నాలుగు ట్రిప్పులు ఇసుక తరలిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకు గానూ ప్రతి ట్రాక్టర్ యజమాని అధికారులకు నెలకు రూ.30 వేల చొప్పున మాములు ఇస్తున్నట్లు తెలుస్తుంది. ఇలా నెలాకు రూ.15 లక్షలు వైసిపి నాయకులు, అధికారులు చేరుతున్నట్లు కొందరు వైసిపి నాయకులు బహిరంగంగా చెబుతున్నారు.

వినతి పత్రం అందజేత

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ ఏపిటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు దశల వారి పోరాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 17 డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రాన్ని నాగులుప్పలపాడు తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది గిరినాథ్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనుల నుంచి తప్పించాలని, ప్రతి నెల 1వ తేదీన జీతాలు ఇవ్వాలని, పిఎఫ్, ఏపిజిఐఎల్ తుది చెల్లింపుల లోన్లు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రకాశం జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాసులు, జిల్లా మాజీ కార్యదర్శి వి రామారావు, జిల్లా కార్యదర్సులు జెవిఆర్, కె తిరుమల, రాష్ట్ర కౌన్సిలర్ బషీరున్నీసా, మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈశ్వరయ్య, మౌలాలి, జిల్లా కౌన్సిలర్లు టి ఆంజనేయులు, కాట్రగడ్డ వెంకటరావు, సబ్ కమిటీ సభ్యులు ఎన్ సంజీవకుమార్, అల్లాభక్షు, పాల్ బాబు పాల్గొన్నారు.

55 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండల కేంద్రం భట్టిప్రోలులో అక్రమంగా తరలిస్తున్న 55 బస్తాల రేషన్ బియ్యాన్ని గురువారం గుంటూరు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు పట్టుకున్నారు. భట్టిప్రోలులో రేషన్ బియ్యం తరలిస్తున్న సమచారం మేరకు.. స్థానిక హెచ్‌పి పెట్రోలు బంక్ వద్ద నిఘా వేసి వాహనాలు తనిఖీ చేస్తుండగా ఏపి 39 యుహెచ్ 4383 నంబర్ గల అశోక్ లేలాండ్ లారీలో తెల్ల గోతాలలో తరలిస్తున్న ప్రజా పంపిణీ బియ్యం స్వాధీన పర్చుకున్నారు. ఎన్‌ఫోర్స్మెంట్ ఎస్‌పి ఎస్‌వి మాధవరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పౌరసరఫరాల శాఖ సంయుక్తంగా దాడులు చేసినట్లు తెలిపారు. డ్రైవర్ తిరుమాళ్ల లోక మణికంఠ ప్రసాద్‌ను ప్రశ్నించగా గ్రామానికి చెందిన దీపాల శ్రీనివాసరావు కార్డుదారుల నుంచి రాయితీ పంపిణీ బియ్యం కేజీ 13 రూపాయలకు కొనుగోలు చేసి కోళ్లఫారాలకు 17 రూపాయలకు విక్రయిస్తున్నట్లు తెలిపాడన్నారు. దీంతో డ్రైవర్ మరియు ఓనర్ శ్రీనివాసరావుపై నిత్యావసరాల చట్టం 6ఎ ప్రకారం కేసులు నమోదు చేసి బియ్యం వాహనాన్ని అదుపులోకి తీసుకున్నట్లు మాధవరెడ్డి తెలిపారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా జరిగితే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ ఎ శ్రీహరిరావు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ షేక్ సైదులు, స్థానిక పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్ రవీంద్రబాబు తదితరులు ఉన్నారు.



రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్న విజిలెన్స్ అధికారులు

పేదల సంక్షేమమే ధ్యేయం: కోన

ప్రజాశక్తి-కర్లపాలెం

పేదల సంక్షేమమే ధ్యేయంగా సిఎం జగన్ పని చేస్తున్నారని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కర్లపాలెం మండలం గణపవరం గ్రామంలో సంక్షేమ పథకాల పుస్తకాలను శాసనసభ్యులు కోన రఘుపతి మండల నాయకులతో కలిసి పంపిణీ చేశారు. గణపవరం గ్రామానికి మంచినీటి సమస్య ఎప్పటి నుంచో ఉంది. దీనికోసం రూ.89 లక్షలు ఈ గ్రామానికి మంజూరు చేశారు. ఇప్పటి వరకు ఈ గ్రామానికి వివిధ పథకాలు ద్వారా 14 కోట్ల రూపాయలు ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా మెయిన్ రోడ్డు ఏర్పడితే ఉందో ఆ రోడ్డు పోర్టు పనుల వల్ల పాడయినంది. కర్లపాలెం నుండి పెదపులుగు వారిపాలెం వరకు దాదాపు మూడున్నర కోట్లు గవర్నమెంట్ దగ్గర నుంచి అప్రూవల్ తీసుకున్నట్లు తెలిపారు. డబల్ రోడ్డు కింద కర్లపాలెం ఎన్‌హెచ్ నుంచి పెదపులుగు వారి పాలెం వరకు మంజూరు చేశారన్నారు. రాబోయే రోజుల్లో బాపట్ల జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పందరబోయిన సుబ్బారావు, మండల కన్వీనర్ సీతారామరెడ్డి, సర్పంచులు దేవరకొండ అంకమ్మ, శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీలు నాగలక్ష్మి, షేక్ ఆసిఫ్ అలీ, కోఆప్షన్ సభ్యులు అమీర్ బేగ్, నాయకులు పేరాల వెంకట సురేష్, మందపాటి పరమానంద కుమార్, శామ్యూల్ జాన్, శివారెడ్డి, నాగరాజురెడ్డి, షేక్ తాజ్, ఏడుకొండలు, బెనర్జీ, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



గణపవరంలో ప్రజలతో శాసనసభ్యులు కోన రఘుపతి



గుంతలమయంగా మారిన చందలూరు-నూజిలపల్లి రోడ్డు

ఆ రోడ్డులో అడుగడుగునా గుంతలే

ప్రజాశక్తి-పంగులూరు

మండల కేంద్రమైన పంగులూరు నుంచి జిల్లా కేంద్రమైన ఒంగోలుకు వెళ్లే రోడ్డు, అడుగడుగునా గుంతలమయంగా మారి ప్రయాణికులకు ఆటకాన్ని కలిగిస్తుంది. పంగులూరు నుంచి చందలూరు, నూజిల్లపల్లి, పమిడిపాడు, పోతవరం, నాగులుప్పలపాడు, మీదుగా వెళ్లే ఈ రోడ్డు దుర్భరంగా మారిపోయింది. ఒకప్పుడు జిల్లా పరిషత్తు రోడ్డుగా ఉన్న ఈ రహదారిని, సుమారు పది సంవత్సరాల క్రితం ఆర్అండ్‌బి కిందకు మార్చి తారు రోడ్డు వేశారు. ఇప్పటికే మూడుసార్లు తారు వేశారు. అయితే ఈ రోడ్డు అనతికాలంలోనే పూర్తిగా చెడిపోయింది. రోడ్డంతా గుంతలమయంగా మారిపోయి, ఎక్కడ ఏ ప్రమాదం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. ఈ రోడ్డులో ఒంగోలు నుంచి పంగులూరుకు ఆర్టీసీ బస్సులు సుమారు 8 ట్రిప్పులు తిరుగుతాయి. నూజిల్లపల్లి నుంచి చందలూరు హైస్కూల్‌కు విద్యార్థులు బస్సుల్లోనూ, ఆటోల్లోనూ, మోటార్ సైకిల్ పైన వస్తూ ఉంటారు. చందలూరు, నూజిల్లపల్లి గ్రామాల నుంచి వివిధ రకాల పనులపై ప్రజలు మండల కేంద్రమైన పంగులూరుకు వస్తుంటారు. అయితే రోడ్డు బాగా లేకపోవడం వలన ప్రయాణం నరకయాతనగా మారుతోందని ఆ గ్రామాల ప్రజలు చెబుతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డుపై గుంతలు పెద్దపెద్దవిగా మారిపోయాయి. అంతకుముందు వేసిన ప్యాచ్ వర్క్ కూడా అంతా లేచిపోయి గుంతలు ఎక్కువగా మారాయి. ఈ రోడ్డులో ప్రయాణం చేయాలంటే చాలా ఇబ్బందిగా ఉంటుందని ప్రయాణికులు తెలుపుతున్నారు. ఆటో డ్రైవర్లు, బస్ డ్రైవర్లు, ట్రాక్టర్ డ్రైవర్లు, టూ వీలర్ నడిపే వాళ్లు కూడా ఇక్కడ ప్రయాణం చేయలేమంటున్నారు. అధికారులు తక్షణమే స్పందించి ఈ రోడ్డు మొత్తం మళ్లీ తారు రోడ్డు వేయాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

నేటి నుంచి మహాశివరాత్రి ఉత్సవాలు


ప్రజాశక్తి-పర్చూరు

మహాశివరాత్రి సందర్భంగా పర్చూరు మండలం చెరుకూరులోని అగస్త్యేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి 10 గంటలకు స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ కార్యనిర్వాహక అధికారి ఎం నాగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం లింగోద్భవ అభిషేకం జరుగుతుందని అన్నారు. 19వ తేదీ ఉదయం స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుందని నాగయ్య తెలిపారు.

విశ్రాంత అధ్యాపకుడు బాబూరావు మృతి

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విశ్రాంత కామర్స్ అధ్యాపకులు, రచయిత, కవి, నటులు, చిత్రకారులు దర్భా బాబూరావు(78) గురువారం రాత్రి మరణించారు. బాపట్ల పట్టణానికి చెందిన బాబూరావు గత కొంతకాలంగా అస్వస్థతతో గుంటూరులో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. అధ్యాపక వృత్తిలో కొనసాగుతూనే కదిలే రైల్లో కథాకళి అనే హాస్య ప్రసంగాల సంపుటిని వెలువరించారు. ఇంకా ఎన్నో కవితలు, గేయాలు రచించారు. ఆకాశవాణి ద్వారా అనేక హాస్య ప్రసంగాలు, నాటికలు ప్రసారమయ్యాయి. డాక్టర్ అయోమయం, కొత్త మలుపు, మానస చోరుడు, దొంగకు తేలు కుట్టింది, ఈ బస్సు ఎక్కడికి రేడియో నాటికలను ఆయన రచించారు. కన్యాశుల్కం, ఆరని పారాణి, కొత్త చిగురు, పులి మేక, యథా ప్రజా, తథా రాజా మొదలైన నాటకాలలో నటించారు. బాపట్లతో పాటు సిద్దిపేట, వెల్లటూరు గుంటూరులో జరిగిన చిత్రకళా ప్రదర్శనలలో బహుమతులు పొందారు. బాలవాణి లిఖిత మాసపత్రికకు గౌరవ సంపాదకులుగా వ్యవహరించారు. సాహిత్య రంగానికి ఎనలేని సేవ చేశారు. పటేల్ నగర్ బిల్డింగ్ సొసైటీ పునరుద్ధరణలో కీలకమైన పాత్ర పోషించారు. దర్భా మృతి పట్ల ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పిసి సాయిబాబు, ఆర్ట్స్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డబ్ల్యూజికె. మూర్తి, చిత్రకారుడు జీవి, ఆర్ట్స్ కళాశాల ఎకనామిక్స్ అధ్యాపకులు డాక్టర్ కె శ్రీకాంత్, బాబూరావు మృతి పట్ల తీవ్ర సంతాపం తెలిపారు. ఆయనకు భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.



దర్భా బాబూరావు (ఫైల్)

తడి పొడి చెత్తను వేరు చేయండి: ఎంపీడీవో

ప్రజాశక్తి-కొత్తపట్నం

జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం, కొత్తపట్నం మండలంలో గుండమాల గ్రామపంచాయతీలో చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రంలో కాఫీ విత్ క్లాప్ మిత్ర కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుజాత మాట్లాడుతూ ప్రతి ఒక్క క్లాప్ మిత్ర తడి చెత్త, పొడి చెత్త అనేది ఇంటి నుంచి ప్రారంభం కావాలని, ఇంటి నుంచి రెండు బుట్టలలో తడి చెత్త, పొడి చెత్త తీసుకొచ్చే విధంగా ప్రజలలో అవగాహన చేయాలని తెలియజేశారు. తడి, పొడి చెత్తలను చెత్త రిక్షాలో కూడా సంబంధిత డబ్బాలోనే వేయాలని, వాటిని దగ్గరకు తీసుకొని వెళ్లి తడి చెత్తను వర్మీ కంపోస్ట్ తొట్టిలో, పొడి చెత్తలో ఉన్న ప్లాస్టిక్, సీసాలు లేదా లెదర్, నిరుపయోగ గృహాలకు సంబంధించిన పరికరాలు వేరుచేసి సంబంధిత బాక్సులలో వేయాలని చెప్పారు. జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ప్రతి ఒక్కరూ నీరు నిల్వ లేకుండా చేయాలని, కొబ్బరి బొండాలలో నీరు లేకుండా చూడాలని, అలా నీరు నిల్వ ఉన్న యెడల దోమలు గుడ్లు పెట్టి, లార్వాలు, దోమలుగా మారి దోమ కాటుక గురవుతారని దానివల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని ఇంటి యజమానులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి పి సుజాత, మండల విస్తరణ అధికారి బాలచెన్నయ్య, సర్పంచ్ కారాని జయారావు, పంచాయతీ కార్యదర్శి కె వెంకటేశ్వర రెడ్డి, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



కాఫీ విత్ క్లాప్ మిత్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడిఒ, అధికారులు

ట్రాక్టర్‌ను ఢీకొట్టిన లారీ.. డ్రైవర్ మృతి

ప్రజాశక్తి-మద్దిపాడు

జాతీయ రహదారిపై మండల పరిధిలోని ఏడుగుండ్లపాడు ఓల్డ్ నిమ్రా మెడికల్ కళాశాలకు ఎదురు ఒంగోలు నుంచి గుంటూరుకు వెళ్లే రహదారిపై శుక్రవారం వేకువజామున, ట్రాక్టర్‌ను వెనుక నుంచి లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో ట్రాక్టర్ డ్రైవర్ కార్తీక్‌రెడ్డి(23) అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్‌ఐ టీ శ్రీరామ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్ఎన్ పాడు మండలం గురువారెడ్డిపాలెం గ్రామానికి చెందిన బి కార్తీక్‌రెడ్డి టంగుటూరు మండలం ఆలకూరపాడు నుంచి ట్రాక్టర్ మీద కొంత సరుకుతో వస్తున్నాడు. అయితే ఒంగోలు నుంచి గుంటూరు వైపు వెళుతున్న లారీ అతి వేగంగా ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ కార్తీక్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

జెసిబి స్వాధీనం

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

బాపట్ల మండలం స్టువర్టుపురం గ్రామంలో ఇసుక అక్రమ తవ్వకాలు చేస్తున్న ప్రాంతంలో రెవెన్యూ అధికారులు దాడులు నిర్వహించారు. శుక్రవారం రెవెన్యూ అధికారులు మెరుపు దాడులు నిర్వహించి జెసిబిలను అదుపులోకి తీసుకున్నారు. అయితే ఏం జరిగిందో తెలియదు కానీ ఎటువంటి కేసులు నమోదు కాలేదు. యథాతథంగా మరలా ఇసుక తవ్వకాలు అక్రమ రవాణాలు జరుగుతూనే ఉన్నాయి. సిబ్బంది అయితే దాడులు చేసి పట్టుకుంటున్నారు. ఇదిలా ఉండగా శుక్రవారం స్టువర్టుపురం గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు అక్రమ ఇసుక రవాణాపై తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. నిత్యం రాత్రుల్లో పదుల సంఖ్యలో వాహనాల్లో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని ఫిర్యాదులో తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-మద్దిపాడు

ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహసీల్దారుకు వినతిపత్రం అందజేశారు. తమ వినతి పత్రంలో గద్దె నెక్కిన వారం రోజులలో సిపిఎస్ రద్దు చేస్తానని చెప్పిన సిఎం ఆ ఊసే ఎత్తడం లేదని పేర్కొన్నారు. 12వ వేతన సంఘాన్ని నియమించాలని, పెండింగ్‌లో ఉన్న డిఏ మంజూరు చేయాలని, ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని, బోధనేతర పనుల నుంచి తప్పించాలని, 3,4,5 తరగతుల విలీనాన్ని రద్దు చేయాలని, ఖాళీగా ఉన్న 50,000 పోస్టులను భర్తీ చేయాలని, తమ వినతి పత్రంలో కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో మండల అధ్యక్షులు సిహెచ్ మంజుల, కార్యదర్శి భానుమూర్తి, పి శేఖర్‌రెడ్డి, ఎన్‌వి నరసింహారావు, యూ. శ్రీనివాసులు పాల్గొన్నారు.



నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న ట్రస్టు సభ్యులు

పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-మద్దిపాడు: శ్రీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విశాఖపట్నంకు చెందిన శ్రీదేవి.. మండల పరిధిలోని ఇనమనమెల్లూరు గ్రామానికి చెందిన పేదలు, వృద్ధులు 10మందికి నిత్యావసర సరుకులు గ్రామ ఎంపీటీసీ సభ్యులు వాకా కోటిరెడ్డి చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు.

బైకులు ఢీకొని ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-కంభం రూరల్: ఎదురెదురుగా వస్తున్న బైకులు ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన స్థానిక ఎస్‌బిఐ సమీపంలోని ముకుంద రెస్టారెంట్ వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. అనుములు భాను ప్రకాష్, జావీద్ అనేవారు గాయపడ్డారు. భాను ప్రకాష్ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం ఒంగోలు తరలించగా, జావీద్‌ను గిద్దలూరు తరలించినట్లు కంభం ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ శివ నాయక్ తెలిపారు.

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకుందాం

ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు డి రమాదేవి ● చీరాల ఎన్జీవో హోంలో జరిగిన వర్క్ షాప్‌లో పాల్గొన్న ప్రముఖులు

ప్రజాశక్తి-చీరాల

ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలపై నిత్యం పోరాటం చేస్తూ ప్రజల కోసం పనిచేస్తున్న పిడిఎఫ్ పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయ అభ్యర్థి పి బాబూరెడ్డిని గెలిపించాలని ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు డి రమాదేవి కోరారు. చీరాల ఎన్జీవో భవన్లో ఉపాధ్యాయ గ్రాడ్యుయేట్స్ పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు కోరుతూ సమావేశం నిర్వహించారు. ప్రధాన రాజకీయ పార్టీలు సైతం రాజకీయ నిరుద్యోగులను శాసనమండలిలోకి పంపి దోపిడీ విధానాలను కొనసాగించేందుకు పట్టభద్రులను సైతం మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గత మూడేళ్లుగా ఉద్యోగ ఉపాధ్యాయుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఉద్యోగుల రిటైర్మెంట్ వయసును పెంచి నిరుద్యోగులను మోసం చేశారని చెప్పారు. ఉద్యోగాల నియామకం ఏమీ లేకుండా ఆర్భాటంగా ప్రచారానికి పరిమితమైన జాబ్ క్యాలెండరున్ ప్రభుత్వం ప్రకటించి నిరుద్యోగులను భ్రమల్లోకి నెట్టింది అన్నారు. పిఆర్‌సి, డిఎలు ప్రశ్నించినందుకు, సకాలంలో వేతనాలు ఇవ్వాలని కోరినందుకు, ఎన్నికలకు ముందు పాదయాత్రలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ రద్దు చేయమన్నందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు ఉపాధ్యాయులపై అరెస్టులు నిర్బంధాలు ప్రయోగించి దాడులకు పూనుకున్నదని గుర్తు చేశారు. ఇలాంటి ప్రజా సమస్యలను చట్టసభల్లో చర్చించేందుకు ఉద్యోగ ఉపాధ్యాయ నిరుద్యోగుల వాణి వినిపించేందుకు పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సభకు యుటిఎఫ్ జిల్లా నాయకులు బండి భిక్షాలు అధ్యక్షత వహించారు. సభలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్రా రామారావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గౌరాబత్తిన సూరిబాబు, ఎఐటియుసి నాయకులు మేడా వెంకటరావు, రిటైర్డ్ ఎంఈఓ గాది హరిహరరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా అంజయ్య, సిఐటియు బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ గంగయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎన్ బాబురావు, ఎం వసంతరావు, ఊటుకూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



వర్క్ షాప్‌లో మాట్లాడుతున్న ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు డి రమాదేవి



వీరన్నపాలెంలో క్రీడా పరికరాలు అందిస్తున్న నాగభైరు శ్రీనివాసరావు

ఉన్నత పాఠశాలకు క్రీడా పరికరాలు అందజేత

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో పర్చూరు మండలంలోని వీరన్నపాలెం ఎస్ఎన్‌బిజిపిపి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అవసరమైన క్రీడా పరికరాలను క్లబ్ అధ్యక్షులు నాగభైరు శ్రీనివాసరావు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని శిక్షణ పొంది పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పంబి సదానందరెడ్డి, ప్రధానోపాధ్యాయులు తోటకూర శ్రీనివాసరావు, సభ్యులు మున్నంగి వెంకటసుబ్బయ్య, కొల్లా సుబ్బారావు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా వైజ్ఞానిక సదస్సు నిర్వహణపై సమీక్ష

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల జిల్లా స్థాయిలో నిర్వహించే వైజ్ఞానిక సదస్సు నిర్వహణపై జిల్లాలోఉపాధ్యాయులు సమాయత్తం కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి పివిజె రామారావు అన్నారు. శుక్రవారం బాపట్ల ఏబిఎం హైస్కూల్లో నిర్వహించిన మండల విద్యాశాఖ అధికారులు, నోడల్ ప్రధానోపాధ్యాయులు, ఏపీఎంల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ఈనెల 14న బాపట్లలో నిర్వహించాల్సిన జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ వాయిదా పడింది. తిరిగి నిర్వహించేందుకు ఉపాధ్యాయులు సమాయత్తం కావాలన్నారు. ఎప్పుడు నిర్వహించేది తెలియజేస్తామన్నారు. విజయ స్ఫూర్తి తరగతుల నిర్వహణ, నాడు నేడు, స్కూల్ ఇన్నోవేషన్ ప్రోగ్రాం, సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహణపై అధికారులు ఉపాధ్యాయులతో ఆయన సమీక్షించారు. సమావేశంలో డ్వామా పిడి పి అర్జున్‌రావు, పర్చూరు ఉప విద్యాధికారి ఏ కిరణ్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి సాదిక్ మాస్టారు, ఏపీఎంలు, 25 మండలాల ఎంఈఓలు పాల్గొన్నారు.



జాబ్ మేళాలో మాట్లాడుతున్న ప్రతినిధులు

ఉద్యోగ అవకాశాలతో ముందుకు సాగాలి

ప్రజాశక్తి-చీరాల

ఉపాధి అవకాశాలను సక్రమంగా ఎంచుకుని ముందుకు సాగడం వలన యువత ఆర్థికంగా ఎదుగుతారని మునిసిపల్ కమిషనర్ ఏసయ్య, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి గుటా సుధాకర్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి రమాదేవి అన్నారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎపిఎస్-ఎస్ఎసి), ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో ఎన్ఆర్అండ్‌పిఎం హైస్కూల్ ప్రాంగణంలో మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఈ మేళాకు ఆయా కంపెనీల నుంచి 20 మంది పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించగా 383 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో ఉత్తమ ప్రదర్శన కనబరచి 129 మంది సెలక్ట్ అయినట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే రెండో దశ ఇంటర్వ్యూకు 88 మంది అభ్యర్థులు సెలక్ట్ అయినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్లేస్మెంట్ ఎగ్జిక్యూటివ్ రమేష్‌బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెం కటేశ్వరరావు, ఆయా సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

నూతన వంగడాల పట్ల రైతుల ఆసక్తి

ప్రజాశక్తి-పంగులూరు

పంటలకు వచ్చే చీడపీడల దృష్ట్యా వాటిని తట్టుకొని నిలబడే నూతన వంగడాల వైపు ప్రస్తుతం రైతులు ఆసక్తిగా చూస్తున్నారని, నంద్యాల విత్తన పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త జయలక్ష్మి తెలిపారు. మండలంలోని చందలూరు గ్రామంలో, రెండు ఎకరాల్లో పరిశోధన కేంద్రం వారు కనుగొన్న నూతన శనగ వంగడాలను సాగు చేస్తున్నారు. ఈ పంటను శుక్రవారం నంద్యాల విత్తన పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుతం పంటల్లో వస్తున్న చీడపీడలను తట్టుకొని ఉండే నూతన శనగ విత్తనాలు కనుగొన్నట్లు తెలిపారు. ఈ విత్తనాలు చందలూరు గ్రామంలో రెండు ఎకరాల్లో సాగు చేసినట్లు తెలిపారు. శనగలో ప్రస్తుతం రబీలో వేసే జెజె విత్తనాలకు బదులు 440 రకం, బోర్డులకు బదులు 2003 రకం ప్రత్యామ్నాయంగా చూసినట్లు తెలిపారు. కొత్త రకం విత్తనాలు వేసిన ఎర్రమనేని వెంకట్రావుకు పంట బాగా పండినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కీటక విభాగం పరిశోధకులు డాక్టర్ ముజుసాద్, తెగుళ్ల విభాగం పరిశోధకుడు డాక్టర్ చైతన్య, ప్లాంటేషన్ ఫీడ్ విభాగం పరిశోధకులు డాక్టర్ రమాదేవి, గ్రామ రైతులు పాల్గొన్నారు.



చందలూరులో శనగ పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు, రైతులు

సిపిఆర్‌పట్ల అవగాహన ఉండాలి: డాక్టర్ బాబూరావు

ప్రజాశక్తి-చీరాల

ప్రస్తుత సమాజంలో పని ఒత్తిళ్ల, మారిన ఆహారపు అలవాట్లతో చిన్న వయసులోనే అనేకమంది గుండె సంబంధిత వ్యాధుల బారిన పడి గుండెపోటుతో మృతి చెందుతున్నారని, అయితే ఆ సందర్భంలో ప్రథమ చికిత్స అయిన సిపిఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉన్నట్లయితే ప్రాణాలు కోల్పోకుండా వ్యక్తిని బతికించేందుకు అవకాశం ఏర్పడుతుందని రోటరీ అధ్యక్షులు, గుండె వైద్య నిపుణులు డాక్టర్ బాబురావు అన్నారు. శుక్రవారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు ఆయన గుండె జబ్బుల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబురావు మాట్లాడుతూ గుండె సంబంధిత వ్యాధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని పేర్కొన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే వైద్యులను సంప్రదించాలని అన్నారు. గుండె వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన ఆహారం, చేయవలసిన వ్యాయామాలు, గుండె నొప్పి వస్తే, అంబులెన్స్ వచ్చే లోపల చేయవలసిన ప్రథమ చికిత్స గురించి వివరంగా తెలియజేశారు. మనిషి గుండె బొమ్మను చూపిస్తూ, విద్యార్థులతో సిపిఆర్ చేయించి వారికి అవగాహన కల్పించారు. అనంతరం వారికి పలు ఆరోగ్య సూచనలను చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సిపిఆర్‌పై అవగాహన కలిగిస్తున్న డాక్టర్ బాబూరావు

హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం: ఎస్‌పి

హెల్మెట్ ధారణ గురించి జిల్లా అంతటా ప్రచారం చేపట్టిన పోలీసులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రతి ఒక్క ద్విచక్ర వాహన చోదకుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని, జిల్లాలో రోడ్డు ప్రమాదాల వలన గడిచిన రెండు సంవత్సరాలలో మరణించిన వారిలో 43 శాతం మంది ద్విచక్ర వాహనదారులే ఉన్నారని బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ హెల్మెట్ల ఆవశ్యకత గురించి జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని, రహదారి భద్రత మన జీవితాలకు రక్షణ అని తెలిపారు. చాలా వరకు రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదం వలన జరుగుతున్నాయని, కేవలం మోటార్ వాహన చట్టంలోని నిబంధనల కోసమో లేక పోలీసులు వేసే జరిమానాల నుంచి తప్పించుకోవటం కోసమో హెల్మెట్‌ను ధరించడం కాకుండా మన భద్రత కోసం, డ్రైవింగ్ సమయంలో మన కుటుంబాలను గుర్తు చేసుకోవాలని తెలిపారు. బాధ్యతాయుతంగా క్రమశిక్షణతో డ్రైవింగ్ చేయడం వలన రోడ్డు ప్రమాదాలను చాలా వరకు నివారించవచ్చునని అన్నారు. తప్పనిసరిగా ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని జిల్లా ఎస్పి ప్రజలకు సూచించారు. గడిచిన రెండు సంవత్సరాలలో జరిగిన మొత్తం రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనాలలో ప్రయాణిస్తున్న వారే 54 శాతం రోడ్డు ప్రమాదాలకు గురయ్యారని, దాదాపు 47 శాతం మంది గాయపడగా, దాదాపు 44 శాతం మంది మరణించారని ఎస్‌పి తెలిపారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు హెల్మెట్ ధరించకపోవడం వల్ల ఏదైనా అనుకోని రోడ్డు ప్రమాదం సంభవించినప్పుడు తలభాగంలో బలమైన గాయాలు తగలడం వల్ల మరణిస్తున్నారన్నారు. హెల్మెట్ ధరించి ప్రయాణం చెయ్యడం వల్ల ఏదైనా అనుకోని రోడ్డు ప్రమాదం జరిగినప్పటికీ తలకు రక్షణగా హెల్మెట్ వుంటుందని, కనుక ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశం ఎక్కువగా వుంటుందనే ఉద్దేశంతో రాష్ట్ర డీజీపీ కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారికి హెల్మెట్ ధరించడం వలన కలిగే ప్రయోజనాల గురించి, దాని ఆవశ్యకత గురించి వివరిస్తూ హెల్మెట్ గురించి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఇటీవల మేదరమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని 16వ నెంబరు జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ గురించి అవగాహన కల్పించి ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేసి, హెల్మెట్ ధరించడం పట్ల జిల్లాలోని ప్రజలకు విస్తృత అవగాహన కల్పించామన్నారు. అదేవిధంగా బాపట్ల జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్‌ల పోలీస్ అధికారులు ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారన్నారు. ప్రతిరోజూ వివిధ రకాల కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తూ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరిస్తే కలిగే ఉపయోగాలు గురించి, ఎటువంటి హెల్మెట్‌లు ధరించాలి అనే పలు విషయాల గురించి ప్రజలకు, యువతకు, విద్యార్థులకు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.



హెల్మెట్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి 5
శనివారం 18 ఫిబ్రవరి 2023

హాస్టల్ వార్డెన్ సస్పెన్షన్‌కు సిఫార్సులు

- ఎంపిడిఒతో సమావేశమైన సోషల్ వెల్ఫేర్ డీడీ
- వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకుల వినతి



ఎంపిడిఒతో మాట్లాడున్న సోషల్ వెల్ఫేర్ డీడీ



సోషల్ వెల్ఫేర్ డీడీకి వినతి పత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి -శింగరాయకొండ

శింగరాయకొండ హాస్టల్ వార్డెన్ సస్పెండ్ చేసేందుకు సిఫార్సు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. హాస్టల్‌లోని విద్యార్థినులకు మరో చోటకు తరలిం చేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. సోషల్ వెల్ఫేర్ డిడి దానయ్య, ఎంపిడిఒ షేక్ జమీ ఉల్లా శుక్రవారం సమావేశమై హాస్టల్ విషయంపై చర్చించారు. తొలుత మండల ప్రత్యేక అధికారి చంద్రశేఖర్ రెడ్డి, తహశీల్దారు ఉష, ఎంపిడిఒ జమీఉల్లా మూలగుంటపాడులో ఓ భవనాన్ని పరిశీలించారు. అనంతరం మండల కాంప్లెక్స్‌లో ఉన్న హాస్టల్లో పరిశీలించారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దష్టికి తీసుకుపోయి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. హాస్టల్ వార్డెన్ జగదీశ్వరి బాలికలకు భోజనం పెట్టకుండా ఇబ్బందులు పెడుతున్న విషయం గురించి పత్రికల్లో రావడంతో రాష్ట్ర స్థాయి అధికారులు కూడా నివేదిక కోరారు. అందులో భాగంగా అధికారులు అధికారులు నివేదిక తయారు చేసి రాష్ట్రస్థాయి అధికారులకు పంపారు. హాస్టల్‌లో భోజన వసతి, తాగు, వాడుక నీరు, మరుగుదొడ్లు లాంటి వసతులు పూర్తిస్థాయిలో లేనందున సమగ్రా నివేదిక తయారు చేసి జిల్లా కలెక్టర్‌కు పంపుతున్నట్లు అధికారులు తెలిపారు. హాస్టల్ వార్డులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పేముల బాబూరావు, రవి, దామతోటి శ్రీనివాసరావు తదితరులు సోషల్ వెల్ఫేర్ డిడి యు. దానయ్యకు వినతి పత్రం అందజేశారు.

వైద్యశాలలో తనిఖీ

ప్రజాశక్తి-కొండపి

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని మండల ప్రత్యేక అధికారి అన్నపూర్ణ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కంటి వైద్య పరీక్షల పరికరాలను పరిశీలించారు. కంటి అద్దాలు మొత్తం 977 ఉన్నాయని, అందులో దాదాపు 200 అద్దాలు సంవత్సరంపై పడినివి ఉన్నాయని వాటి ఇన్నాళ్లు ఎందు ఆసుపత్రిలో ఉంచారని వైద్య సిబ్బంది పై మండి పడ్డారు. లబ్ధిదారులు వెంటనే కంటి అద్దాలు ఇవ్వాలని సూచించారు. అనంతరం మండల పరిధిలోని అనకర్లపూడి గ్రామంలో జగనన్న గృహ లబ్దిదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ మాట్లాడుతూ ఉగాది నాటి గృహ నిర్మాణాలు పూర్తఅయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -శింగరాయకొండ

శింగరాయకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ చైతన్య కష్ణ ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వర కాలనీలోని డాక్టర్ వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లో శుక్రవారం వైద్యపరీక్షలు నిర్వహించారు. దీర్ఘకాలిక వ్యాధులలతో బాధపడుతున్న 40 మందికి వైద్యపరీక్షలు నిర్వహించిన ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు సయ్యద్ మసూద్ అలీ, మనీషా, శ్రీహరి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు టీషర్టులు అందజేత



టీషర్టులు అందజేస్తున్న ఆరెటోటి బాబూరావు

ప్రజాశక్తి-కొండపి

ప్రభుత్వ పాఠశాల్లోని క్రీడా నైపుణ్యం కలిగిన విద్యార్థులకు స్పోర్ట్స్ టీషర్టులు అంద జేస్తున్నట్లు ఏసురత్నం ఫౌండేషన్ వ్యవ స్థాపకుడు ఆరెతోటి బాబూరావు తెలిపారు .మండల పరిధిలోని పెట్లూరు జిల్లా షరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆరెతోటి బాబూరావు, ఆరెతోటి ఝాన్సీరాణి చేతుల మీదుగా శుక్రవారం టీషర్టులు అందజేశారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని అనేక మంది విద్యార్థులు క్రీడలలో నైపుణ్యం కలిగి ఉన్నట్లు తెలిపారు. వారిని ప్రోత్సహిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తారని తెలిపారు. 11 మంది బాలురు, 9 మంది బాలికలకు టీషర్ట్స్ అందజేశారు.

రాష్ట్ర స్థాయికి ఎంపిక విద్యార్థులు వీరే..

పెట్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్.అయ్యప్ప బేస్‌బాల్‌లో 3వ స్థానం సాధించాడు. కె.వెంకటేశ్వర్లు కబడ్డీ 3వ స్థానం సాధించాడు. కె.సనీత్‌కుమార్ (త్రోబాల్), ఎ.దయాకర్ (త్రోబాల్), కె.యలమంద (సాఫ్ట్‌బాల్), కె.హర్షవర్ధన్(టెన్నికాయిడ్), జి.సాదుల్లా (షూటింగ్, వాలీబాల్) ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీకలు ఎంపికయ్యారు.

కంటి అద్దాలు అందజేత

ఏసురత్నం ఫౌండేషన్ ఆధ్వరంలో పెట్లూరుకు చెందిన కంటి అద్దాలు అందజేశారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన వైద్యశిబిరంలో కంటి అద్దాలు అవసరమని నిర్ధారించిన వారికి ఆరెతోటి ఝాన్సీరాణి, ఆరెతోటి బాబూరావు చేతుల మీదుగా కంటి అద్దాలు అందజేశారు.

నిరుత్సాహపరిచిన గ్రానైట్‌స్టోనా



గ్రానైట్ స్టోనాలో శిద్ధా సుధీర్ కుమార్

ప్రజాశక్తి-చీమకుర్తి

ఈనెల 15నుంచి బెంగుళూరులో నిర్వహిస్తున్న అంతర్జాతీయ గ్రానైట్‌స్టోనా గెలాక్సీ గ్రానైట్ రంగాన్ని నిరుత్సాహ పరిచింది.అంతర్జాతీయంగా పలు దేశాల నుంచి,పలు రాష్ట్రాల నుంచి బయ్యర్లు, గ్రానైట్ యజమానులు గ్రానైట్ స్టోనాకు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు క్వార్ట్‌జ్ ,మార్బులు మాన్యుమెంట్స్ ఆకట్టుకున్నాయి. అయితే గెలాక్సీ గ్రానైట్ పరిశ్రమ గడ్డుపరిస్థితులు ఎదుర్కొం టున్న నేపథ్యంలో నిర్వహిస్తున్న బెంగుళూరు స్టోనా గ్రానైట్ రంగానికి మంచి ఊపునిస్తుందని ఆశించారు. మార్బుల్, క్వార్ట్‌జ్ ఖనిజాల యజ మానులే అధికంగా పాల్గొన్నారు. గెలాక్సీ గ్రానైట్ నుంచి స్టాల్స్ ఏర్పాటు చేయడానికి యజమానులు ఎవరూ ముందుకు రాలేదు. ఈ గ్రానైట్ స్టోనాలో యువపారిశ్రామికవేత్త శిద్దా సుధీర్‌కుమార్, శివరామ్, వీవాగ్రానైట్ అధినేత నవీన్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

వేద ఫార్మసీలో ఫ్రెషర్స్‌డే వేడుకలు



నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థినులు

ప్రజాశక్తి-ముండ్లమూరు

మండల పరిధిలోని పోలవరం క్రాస్ రోడ్డు వద్దనున్న వేద ఫార్మసీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు శుక్రవారం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రియదర్శని కాలేజీ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ చందుబాబు, తహశీల్దారు ఉషారాణి మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. వేదకాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యం పెంచుకోవడం ద్వారా భవిష్యత్తు తరాలకు నాణ్యమైన మందులను కనుగొనే అవకాశం ఉందన్నారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

తలమళ్లలో 'పొలంబడి'

ప్రజాశక్తి-పొదిలి

పప్పు శనగలో ఎండు తెగులు నివారణకు రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఎఒ జైనులాబ్దిన్ తెలిపారు. మండల పరిధిలోని తలమళ్ల గ్రామంలో పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ విత్తనాలు విత్తేముందు తప్పని సరిగా విత్తన శుద్ధిచేయాలన్నారు. తద్వారా పంటలకు తెగుళ్ల బెడద తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తలమల్ల సర్పంచి తెల్ల మేకల వెంకటసుబ్బమ్మ, శ్రీను, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు. **పెద్దదోర్నాల :** మండల పరిధిలోని చిన్నదోర్నాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ వైఎస్ఆర్ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ జవహర్‌లాల్ నాయక్ రైతులకు మినుము, బొబ్బర్లు పంటలలో పురుగులు, తెగుళ్లను నివారణ గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ నెల 25 నాటి ఈ క్రాప్ నమోదు, ఇకెవైసి పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రాజేంద్ర ప్రసాద్, ౖతులు పాల్గొన్నారు.

వెండి చెంబులు బహూకరణ

ప్రజాశక్తి-త్రిపురాంతకం

త్రిపురాంతకంలోని శ్రీ పార్వతి సమేత త్రిపురంతాకేశ్వర స్వామి ఆలయానికి ఒంగోలుకు చెందిన ఏరువాక ఆగ్రో ప్రొడక్ట్ కంపెనీ యజమాని జక్కిరెడ్డి బ్రహ్మారెడ్డి దంపతులు రూ. 80 వేల విలువైన నాలుగు వెండి చెంబులు బహూకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు విశ్వం నారాయణ శాస్త్రికి శుక్రవారం వెండి చెంబులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జక్కిరెడ్డి బ్రహ్మారెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఎల్‌ఒసి పత్రం అందజేత



ఎల్ఒసి పత్రం అందజేస్తున్న మంత్రి సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

లివర్ సమస్యతో బాధపడుతున్న వ్యక్తికి రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 10 లక్షలు మంజూ రయ్యాయి. యర్ర గొండపాలెం మండలం వై.కొత్తపల్లి గ్రామానికి చెందిన అంబటి మల్లేశ్వరికి వైద్య ఖర్చుల కోసం దాదాపు రూ. 20 లక్షలు అవుతాయని అంచనా పంపారు. మంత్రి సురేష్ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు ఆదుకోవాలని కోరారు. స్పందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సహాయ నిధి నుంచి రూ. 10 లక్షలు లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా వైద్యాశాలకు మంజూరు చేశారు. విజయవాడలోని తన క్యాంప్ కార్యాలయంలో ఈ మేరకు ఎల్ఒసి కాపీని మంత్రి సురేష్ శుక్రవారం అందజేశారు. తమకు వైద్య ఖర్చులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికు, ప్రత్యేక శ్రద్ధతో మంజూరు చేయించిన మంత్రి సురేష్‌కు బాధిత కుటుంబ సభ్యులు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, అంబటి రామిరెడ్డి పాల్గొన్నారు.

పశువైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి



రికార్డులు పరిశీలిస్తు బేబిరాణి

టంగుటూరు : పాడిరైతులు సంచార పశువైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధకశాఖ జిల్లా సంయుక్త సంచాలకులు డాక్టర్ కె.బేబీరాణి తెలిపారు. మండల పరిధిలోని వల్లూరు రైతు భరోసా కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌బికెలోని గ్రామ పశుసహాయకుల రికార్డులను పరిశీలించారు. రైతుల కెసిసి రుణాలకు సంబంధించిన స్టిక్లర్లను కేంద్రాల్లో బహిరంగపరచాలన్నారు. పశువులను రోడ్లపై వదిలివేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూరారెడ్డిపాలెం పశు వైద్యాధికారి డాక్టర్ జి.విజయమాధవి, వల్లూరు గ్రామ పశుపోషకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యర్రగొండపాలెంలో..

'కాఫీ విత్ క్లాప్ మిత్ర'

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండలంలోని గోళ్లవిడిపి గ్రామంలో కాఫీ విత్ క్లాప్ మిత్ర కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామంలో పర్యటించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు తెలిపారు. చెత్తా చెదారాన్ని వీధుల వెంట పడవేయకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు రవీంద్రారెడ్డి, ఎంపిడిఒ రంగసుబ్బ రాయుడు, ఇఒఆర్‌డి రామసుబ్బారెడ్డి, హౌసింగ్ ఎఇ అంజిరెడ్డి, వెలుగు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టులపై నిర్లక్ష్యం తగదు : సిపిఐ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

ప్రాజెక్టులపై నిరక్ష్యం తగదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకష్ణ తెలిపారు. మండల పరిధిలోని కొత్తూరు గ్రామ సమీపంలో వెలుగొండ ప్రాజెక్ట్ పనులను సిపిఐ బృందం శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రామకృష్ణ మాట్లాడారు. వెలుగొండ ప్రాజెక్ట్ మొదటి టన్నెల్ పూర్తి అయ్యిందని, రెండో టన్నెల్ పనులు 2.5 కిలోమీటర్లు పెండింగ్‌లో ఉన్నట్లు కాంట్రాక్టర్లు చెబుతున్నారన్నారు. ప్రాజెక్ట్ ముంపు గ్రామాల బాధితులను ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ద్వారా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఉత్తరాంధ్రలోని ప్రాజెక్టుల నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో కదలికలు లేవన్నారు. వచ్చే బడ్జెట్ సమావేశాల్లో ప్రాజెక్టులకు అధిక నిధులు కేటా యించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, రావులపల్లి రవీంద్ర నాథ్, ఈశ్వరయ్య, ఎంఎల్. నారాయణ, హరినారాయణ, అందె నాసరయ్య, వీరారెడ్డి, శ్రీనివాసులు, విశ్వరూపాచారి, తిరుమలయ్య పాల్గొన్నారు.



వెలిగొండ ప్రాజెక్టును పరిశీలిస్తున్న సిపిఐ బృందం

ఏఒక్కరికి అన్యాయం జరిగినా సహించేదిలేదు

పెద్దారవీడు : పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన నిర్వాసితుల్లో ఏ ఒక్కరికి అన్యాయం జరిగినా సహించేది లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ హెచ్చరించారు. మండల పరిధిలోని సుంకేసుల గ్రామ నిర్వాసితులతో శుక్రవారం ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాసితులు తమ సమస్యలను వివరించారు. పాతికేళ్లు దాటినా తమకు పునరావాసం కల్పించ లేదన్నారు. ఎప్పటికి ప్యాకేజి అందుతుందో కూడా తెలియదన్నారు. ఎప్పుడో ఇచ్చిన పరిహారంతో సరిపెట్టాలని చూస్తున్నారన్నారు. నిర్వాసితుల సంఖ్య కుదించే యోచనలో ప్రభుత్వం ఉందన్నారు. నిర్వాసితుల సమస్యలు విన్న అనంతరం రామకృష్ణ మాట్లాడారు. నిర్వాసితులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేలా ఉద్యమిస్తామన్నారు. వైసిపి ప్రభుత్వం వెలిగొండను పూర్తి చేసే ఆలోచనలో లేదన్నారు. ఏడాదిలో పూర్తి చేస్తామని చెప్పిన జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలు సమీపిస్తున్నా... వెలిగొండ పనుల్లో కానీ... నిర్వాసితులను ఆదుకోవడంలోనూ ఒక్క అడుగు కూడా ముందుకు పడ లేదన్నారు. నిర్వాసితులంతా ఐక్యంగా కదిలి రావాలన్నారు. బలమైన ఉద్యమం నిర్మిస్తే తప్ప న్యాయం జరగదన్నారు. గజిట్‌లో పేర్కొన్న ప్రతి ఒక్కరికీ ప్యాకేజి ఇవ్వాలని, పునరావాసం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణను కలిసిన టిడిపి నాయకులు

మార్కాపురం : పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు సందర్శనలో భాగంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ శుక్రవారం మార్కాపురానికి విచ్చేశారు. ఈ సందర్భంగా టిడిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, టిడిపి యర్రగొండపాలెంనియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, వక్కలగడ్డ మల్లికార్జునరావు, శాసనాల వీరబ్రహ్మం తదితరులు పూల సుబ్బయ్య శాంతి భవన్‌లో రామకృష్ణను మర్యాద పూర్వకంగా కలిశారు. వెలిగొండ ప్రాజెక్టు పనుల్లో జరుగుతున్న జాప్యంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకలు వెలిగొండ ఉద్యమానికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పెద్దారవీడు మండల కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి, నాయకులు గొట్టం శ్రీనివాసరెడ్డి, షేక్ మాబు, జడ్డా రవి పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలపై సమీక్ష

ప్రజాశక్తి-ముండ్లమూరు

ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందేలా చూడాలని ఉద్యానవనశాఖ పీడీ, మండల స్పెషల్ ఆఫీసర్ రవీంద్రబాబు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ ప్రతి పేదవాడికి పథకాలు అందేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కుసుమకుమారి, పశువైద్యాధికారి డాక్టర్ విజయ లక్ష్మి, కాశీ రెడ్డి, ఇఒఆర్‌డి ఓబులేషు, ఎపిఒ కొండయ్య, ఎపిఎం హనుమంతరావు పాల్గొన్నారు. **దర్శి :** ఉగాది నాటికి జగనన్న కాలనీ లేఅవుట్లలోని గృహ నిర్మాణాలను పూర్తి చేయాలని మెప్మా పీడీ, మండల ప్రత్యేకాధికారి రవికుమార్ తెలిపారు. ఎంపిడిఒ కార్యాలయంలో హౌసింగ్ డిఇ నిరక్షన్‌రావు ఆధ్వర్యంలో సచివాలయ ఉద్యోగులతో గృహ నిర్మాణాలపై శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గృహ నిర్మాణాలు పూర్తి చేసుకుంటే బిల్లులు చెల్లిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ షాకీర్‌బాషా, ఎపిఎం విజయ, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్‌కు విరాళం అందజేత

ప్రజాశక్తి-వెలిగండ్ల

జననీ ట్రస్టు ద్వారా గత 36 రోజులుగా కనిగిరిలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌కు మండల పరిధిలోని మరపగుంట్ల గ్రామానికి చెందిన నియోజకవర్గ రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి సోదరుడు కేలం బాలిరెడ్డి తమ కుమార్తె పుట్టిన రోజు సందర్భంగా అన్నా క్యాంటీన్‌కు రూ.25వేల విరాళంగా అందజేశారు. జననీ ట్రస్టు ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి శుక్రవారం నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌ఛార్జి దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు కర్నాటి భాస్కర్‌రెడ్డి, అక్కి రాజేందర్రెడ్డి, మరుగుంట్ల గ్రామ టిడిపి అధ్యక్షుడు ముత్తిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి-తర్లుపాడు

స్థానిక నాయుడుపల్లి కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఐసిడిఎస్ పీడీ వై.ధనలక్ష్మి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల రిజిస్టర్‌ను పరిశీలించారు. పౌష్టికాహారం సక్రమంగా అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి సిడిపిఒ పద్మావతి, బేస్తవారిపేట సిడిపిఒ నాగమణి, నాయుడుపల్లి కాలనీ అంగన్‌వాడీలు వై. వెంకటశివ లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండల పరిధిలోని పోతురాజుపెంట, గౌతమ బుద్దుని గూడెం, బిళ్లగొంది పెంట గిరిజన గూడేల్లో వెంకటాద్రిపాలెం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ కోటా నాయక్, సయ్యద్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్యశిబిరం నిర్వహించారు. గర్భిణులులు, బాలింతలకు, టీకాలు వేశారు. రక్తహీనతతో బాధ పడుతున్న వారికి ప్రొటిన్ పౌడర్లు, ఐరన్ మాత్రలు, టానిక్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పిల్లి ఆవులయ్య, నాగలక్ష్మి, వెంకటరమణ, నలగాటి వెంకట్రామయ్య నాయుడు, శ్రావణి పాల్గొన్నారు.

చింతలచెరువును కలిసిన 'దద్దాల'

ప్రజాశక్తి-కనిగిరి

రానున్న ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి విజయం సాధించేందుకు వైసిపి శ్రేణులు సమిష్టి కృషి చేయన్నుట్లు రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ ఛైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి తెలిపారు. హనుమంతునిపాడు జడ్‌పిటిసి డాక్టర్ దద్దాల నారాయణ సూర్యనారాయణ రెడ్డిని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశాడు. ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధిపై వారు చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మూలే గోపాల్‌రెడ్డి, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, చింతం శ్రీనివాసులు, కటికల వెంకటరత్నం, కొత్తపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సాగర్ నీటితో చెరువును నింపాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం



మాట్లాడుతున్న వెంకటరామిరెడ్డి

ఐదు కిమీ దూరంలో ఉన్న సాగర్ కాలువపై లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి గురిజేపల్లి చెరువును సాగర్‌జలాలతో నింపాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. గురిజేపల్లి గ్రామస్తులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ గురిజేపల్లి చెరువును నింపడం వల్ల కేశినేనిపల్లి, వాదం పల్లి, అమానుగుడిపాడు, బోయల పల్లి, గురిజేపల్లి గ్రామాల పరిధిలో 3,500 ఎకరాల పరిధిలో వ్యవసాయ బోర్లలో నీటిమట్టం పెరుగు తుందన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణానికి రూ. కోటి ఖర్చు అవుతుందన్నారు. గతంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పినా ఆచరణలో జరగలేదన్నారు. మంత్రి సురేష్ జోక్యం చేసుకొని లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి సాగర్ జలాలతో గురిజేపల్లి చెరువును నింపి ఐదు గ్రామాల రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అచ్చిరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, నారాయణరెడ్డి, ప్రసాద్, కాశిరెడ్డి, రాజారెడ్డి, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-కనిగిరి



సమస్యలు తెలుసుకుంటున్న ఛైర్మన్ గఫార్

ధీర్ఘకాలంగా పెడింగ్‌లో ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ తెలిపారు. కనిగిరి నగరపంచాయతీ పరిధిలోని కాశిరెడ్డి కాలనీలో శుక్రవారం పర్యటించి ప్రజలను అడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ ,మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. వ్యాధులబారిన పడకుండా ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో కాంట్రాక్టర్ యోగిరెడ్డి, వైసిపి నాయకులు అంజయ్య,మల్లయ్య, మురళీకృష్ణ,శ్రీనివాసులు, సచివాలయ శానటరీ సెక్రటరీ కాశీరాజు,ఆశావర్కర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిపనులు పరిశీలన

ప్రజాశక్తి-దర్శి

ఉపాధి హామీ పనులు చేసే కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని డ్వామా పీడీ శ్రీనారెడ్డి తెలిపారు. తాళ్లూరు మండలం శివరామపురంలో నిర్వహిస్తున్న ఉపాధి పనులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ఎలాంటి సమస్యలు ఎదుర్కోకుండా కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం ఈ సందర్భంగా మెడికల్ కిట్లు పంపిణిచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు, జడ్‌పిటిసి మారం వెంకటరెడ్డి, వైస్ ఎంపిపి ఇడమకంటి వెంకటేశ్వరరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు కరిముల్లా, ఎపిఒ మురళి, సిసి ప్రసాద్, హనుమంతరావు పాల్గొన్నారు. **యర్రగొండపాలెం :** సిబ్బంది అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని ఉపాధి హామీ పథకం స్టేట్ కౌన్సిల్ మెంబర్ అడిపి కరుణాకర్ తెలిపారు. మండలపరిధిలోని మొగుళ్లపల్లి, వీరభద్రాపురం, కాశికుంట తాండా, యర్రగొండపాలెం గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధి పనులను శుక్రవారం తనిఖీ చేశారు. సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనికి వచ్చిన వారికే మస్టర్ వేయాలన్నారు. గ్రామంలో లేని వారికి, పనులకు రాని వారికి మస్టర్లు వేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రంలో ఎపిఒ కందుకూరు నాగేశ్వరరావు, టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల్లో తనిఖీ

ప్రజాశక్తి - కంభం రూరల్



రికార్డులు పరిశీలిస్తున్న అకడమిక్ మానిటరింగ్ బృంద సభ్యులు

మండల పరిధిలోని జంగంగుంట్ల ఎటిఆర్ పాఠశాల, ఎంఎస్ఎన్ కందులాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను అకడమిక్ మానిటరింగ్ బందం సభ్యులు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పర్యవేక్షణ బందం సభ్యులు మాట్లాడుతూ పాఠశాల లను పర్యవేక్షించడం, ఆకస్మిక తనిఖీలు చేయడం ద్వారా పాఠశాలలో ఉత్తమ విద్యా ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు.ప్రార్థనా సమయం మొదలు పాఠశాల ముగింపు వరకూ అన్ని అంశాలను పరిశీలించి నమోదు చేస్తున్నట్లు తెలిపారు. తనిఖీల్లో భాగంగా పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వివరాలు, పాఠ్యప్రణాళికలు, వార్షిక ప్రణాళికలు, సంస్థాగత ప్రణాళికలు, ఉపాధ్యాయుల దైనందినిలు, బోధనో పకరణాలను పరిశీలించారు. తరగతి వారీగా, సబ్జెక్ట్ వారీగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ఉపాధ్యాయుల మాదిరి బోధనను పరిశీలించి కనిష్ట, గరిష్ట స్థాయిలను అంచనా వేశారు. భాషా సామర్థ్యాలను, చతుర్విద ప్రక్రియలను విద్యార్థులలో శాస్త్రీయ అవగాహనను పరిశీలించారు. పాఠశాల విద్యార్థులలో కనీస అభ్యసన సామర్థ్యాలు కలిగివుండేలా చూడాలని, భాషా నైపుణ్యాలను పెంపొందించాలన్నారు. విద్యార్థి కేంద్రీకతంగా కత్యాధార పద్ధతులను ప్రయోగిస్తూ బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యా పర్యవేక్షక బందం సభ్యులు కె.వెంకటరమణయ్య, వై. వీర నారాయణ, బి.పిచ్చిరెడ్డి, సిఆర్‌పి రవీంద్ర నాయక్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రహదారి మరమ్మతుల్లో డొల్లతనం

వెల్లలచెరువు-పుట్టావారిపాలెం గ్రామాల మధ్య రహదారిపై గుంతలు

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలోని వెల్లలచెరువు-సంతమాగులూరు గ్రామాల మధ్యలో ఉన్న గుంటూరు, కర్నూలు హైవే రహదారి మరమ్మతుల్లో అడుగడుగునా డొల్లతనం బహిర్గతమవుతోంది. వెల్లలచెరువు నుంచి సంతమాగులూరు వరకు 8 కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఈ ఏడాది కురిసిన వర్షాలకు రోడ్డు గుంతలమయంగా మారింది. ఈ నేపథ్యంలో గత సంవత్సరం డిసెంబర్ నెలలో ఒంగోలుకు చెందిన సాయినాథ్ కన్‌స్ట్రక్షన్స్ వారు మరమ్మతులు చేశారు. తారు వేసిన గంటల వ్యవధిలోనే కొత్తగా వేసిన తారు లేయరు లేచిపోవడంతో, మళ్లీ రెండు రోజుల వ్యవధిలోనే మరోసారి అదే ప్రాంతంలో తారు వేశారు. మళ్లీ తొలగించి



రోడ్డుపై ఏర్పడిన గుంతలు

వేశారు. అయినా మళ్లీ నెల రోజులు కూడా ఉండకుండా పాత స్థితికే చేరి తారు లేయరు గుంతలుగా పడిపోయింది. ఆ తరువాత మళ్లీ ఇటీవల మూడోసారి కూడా పగుళ్ల వచ్చిన చోట తారు తొలగించి మళ్లీ వేశారు. అయినా ప్రయోజనం కనిపించలేదు. మళ్లీ రోడ్డు పగుళ్ల రావడంతో పనుల్లో అవినీతి జరిగి ఉంటుందని రోడ్డుపై ప్రయాణించేవారు చర్చించుకుంటున్నారు. ఈ రహదారి తరచూ మరమ్మతులకు గురవుతున్న విషయంలో, పాత రోడ్డు నునుపుగా ఉండడం వల్లనే పైన వేసిన తారు లేయరు నిలవడం లేదని, నిర్మాణ సంస్థ ప్రతినిధి కిలారి లక్ష్మీనారాయణ పేర్కొంటున్నారు. మూడుసార్లు మరమ్మతులు చేసినా రోడ్డు పగుళ్ల రావటం వెనుక ఆ పనులలో నాణ్యత ఏ మేరకు ఉందో అర్థమవుతోందని వాహనదారులు చర్చించుకుంటున్నారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ స్కీం ప్రవేశ పెట్టిందని బాపట్ల మండల వైఎస్ఆర్ క్రాంతిపథం ఏపీఎం దగ్గుబాటి కిషోర్ తెలిపారు. బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పించి ఆదాయ వనరులు పెంచుకునేందుకు ఈ పథకం ద్వారా ప్రభుత్వం కృషి చేస్తోందనన్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ పథకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. లబ్ధిదారులు 18 ఏళ్ల వయసు గలవారై రూ.10 లక్షల ప్రాజెక్టుకు ఎనిమిదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. విద్యార్హత లేని వారు రూ.10 లక్షల కంటే తక్కువ ప్రాజెక్టులు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వం సిఫారసు చేసిన సెంట్రింగ్ మెటీరియల్, కాంక్రీట్ మిల్లర్లు, ప్యాడీత్రెషర్లు, మొబైల్ డెకార్టికేటర్, డిజె సౌండ్ సిస్టమ్, టెంట్ హౌస్, వెల్డింగ్ వర్క్స్, ఎయిర్ కంప్రెషర్, వల్కనైజింగ్ పనులు, వ్యవసాయ పనిముట్లు అద్దె, బోర్ వెల్స్ రిపేరింగ్ సర్వీసింగ్, అగ్రికల్చర్ మోటార్‌లు, టైలరింగ్, లేడీస్ బ్యూటీ పార్లర్ నిర్వహించుకోవచ్చు. సిమెంట్/ఫ్లైయాష్ బ్రిక్స్, సిమెంట్ డోర్లు, ఫ్రేమ్‌ల ద్వారా, పార్కింగ్ టైల్స్, సిమెంట్ జాలీలు, రాఫ్టర్‌లు, కాంపౌండ్ గోడలు (జగనన్న హౌసింగ్ కాలనీలలో), అల్మారా తయారీ, రైస్ మిల్లులు, డాల్ మిల్స్, జీడిపప్పు ప్రాసెసింగ్, ఆయిల్ రోటరీలు, ఊరగాయల తయారీ, అప్పడాల తయారీ, చిక్కీలు, ఏదైనా ఇతర రెడీ టు ఈట్ ఫుడ్స్ (వ్యవసాయ మరియు ఆహార ఆధారిత) చేనేత మగ్గాలు, రెడీమేడ్ గార్మెంట్, పెట్టీకోట్ తయారీ, దోమ వలల తయారీ, కర్టెన్లు తయారీ సేవా రంగంలో ప్రాజెక్ట్ కాస్ట్ లిమిట్ రూ.20 లక్షలు ఉంటుందన్నారు. అల్మారా తయారీ, రైస్ మిల్లులు, డాల్ మిల్స్, జీడిపప్పు ప్రాసెసింగ్, ఆయిల్ రోటరీలు, ఊరగాయల తయారీ, అప్పడాల తయారీ, చిక్కీలు, ఏదైనా ఇతర రెడీ టు ఈట్ ఫుడ్స్ (వ్యవసాయ, ఆహార ఆధారిత) ఉత్పత్తుల తయారీకి రుణ సదుపాయం కల్పిస్తారు. ఎస్సీ ఎస్టీ బీసీ మహిళలకు ప్రాజెక్టు ఖర్చులో ఐదు శాతం, ఇతరులకు ప్రాజెక్టు వ్యయంలో పది శాతం లబ్ధిదారుని వాటా భరించాల్సి ఉంటుందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి మహిళలకు ప్రాజెక్టుకు 95 శాతం, ఇతర మహిళలకు 90 శాతం రుణ సదుపాయం కల్పిస్తుందని వివరించారు. పూర్తి వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

‘కన్నా వ్యాఖ్యలపై స్పందన అవసరం లేదు’

బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు

ప్రజాశక్తి-చీరాల, బాపట్ల జిల్లా

కన్నా లక్ష్మీనారాయణ చేసిన వ్యాఖ్యలపై తాను స్పందించాల్సిన అవసరం లేదని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు అన్నారు. బాపట్ల జిల్లా చీరాలలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కన్నా లక్ష్మీనారాయణ చాలా కాలం నుంచి ఆరోపణలు చేస్తున్నారని ,ఆయన వ్యాఖ్యలకు అప్పుడు స్పందించలేదని, ఇప్పుడు స్పందించాల్సిన అవసరం లేదని అన్నారు. తానేంటో పార్టీ పెద్దలకు తెలుసని వీర్రాజు పేర్కొన్నారు. 1978 సంవత్సరం నుంచి తాను బిజెపిలో కార్యకర్తగా చేరి ఈ స్థాయికి చేరుకున్నానని, తమ పార్టీ అభ్యర్థులను ఎంపిలుగా గెలిపించుకున్నానన్నారు. కన్నా తనపై చేసిన ఆరోపణపై చెప్పేది ఏమీలేదని అన్నారు. ఇటీవల విజయవాడలో ఇంద్రకీలాద్రిపై తన వారాహి పూజ సమయంలో బిజెపితో పొత్తులోనే ఉన్నామని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రకటించారని ఈ సందర్భంగా వీర్రాజు గుర్తు చేశారు. రాష్ట్రంలో పలు జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్రం నిధులు మంజూరు చేసిందని, రహదారుల అభివృద్ధితోనే పారిశ్రామికాభివృద్ధి జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వానికి 60 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని, అయితే అన్ని పథకాలకు తామే నిధులు ఖర్చుపెడుతున్నామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పటం శోచనీయమని వీర్రాజు అన్నారు. సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ముప్పల వెంకటరమణ, ఇతర నేతలు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

పర్చూరు వైసిపి ఇన్‌ఛార్జి ఆమంచి

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ వంటి వసతులు పూర్తి స్థాయిలో కల్పించడం ద్వారా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని పర్చూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి, మాజీ శాసనసభ్యులు ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. మండల పరిధిలోని ద్రోణాదుల గ్రామంలో శుక్రవారం పర్యటించిన ఆమంచి పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడారు. మొదటి సారిగా తమ గ్రామ పర్యటనకు వచ్చిన ఆమంచి కృష్ణమోహన్‌కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ముందుగా స్థానిక సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చిన అనంతరం అయన స్థానిక వైసిపి నాయకులతో కలిసి ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలోని రెండు ఎస్సీ కాలనీలతో పాటు ఎస్‌టి కాలనీలో పర్యటించారు. ముఖ్యంగా గ్రామంలో అధ్వానం గా ఉన్న డ్రైనేజీ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించిన ఆమంచి వాటి అభివృద్ధి కోసం తీసుకోవలసిన ప్రణాళిక గురించి స్థానికులతో చర్చించారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు ప్రాథమిక పాఠశాలలను పరిశీలించి ఉపాధ్యాయులు, విద్యార్థులను బోధనకు సంబంధించిన పలు అంశాలను అడిగి పరిశీలించారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలను పరిశీలించి వైద్యురాలు దివ్య లహరి, సిబ్బంది, స్థానికులను వైద్యశాల పనితీరు, అందుకు అవసరమైన పనుల గురించి అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంకాయలపాటి భాగ్యారావు, మండల వైసిపి కన్వీనర్ పఠాన్ కాలేషావలి, మాజీ డైరీ చైర్మన్ ఉప్పలపాటి చంగలయ్య, తాటి వెంకటరావు, ద్రోణాదుల ఎంపిటిసి సభ్యులు పెంటేల సురేష్, గర్నెపూడి రవిచంద్, బాబునాయక్, గడ్డం మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

బాధితులను అన్నివిధాలా ఆదుకుంటాం

కూలి పనులకు ఆటోలో వెళ్లి అద్దంకి సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన ద్రోణాదుల గ్రామానికి చెందిన బాధితులను ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆమంచి కృష్ణమోహన్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ద్రోణాదుల గ్రామానికి చెందిన 38 మంది ఇటీవల అద్దంకి సమీపంలో ఆటో బోల్తాపడి తీవ్రంగా గాయపడడటంతో శుక్రవారం గ్రామంలో వారిని పరామర్శించారు. తక్షణ సాయంగా రూ.1,50,000 నగదు అందించారు.

జగన్, వెంకటేష్ లను గెలిపించుకోవాలి

ప్రజాశక్తి-చీరాల



మాట్లాడుతున్న చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణా రాత్రి

వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలతో పాటు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత వైసిపిదే అని రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో సీఎంగా జగన్మోహన్‌రెడ్డిని, నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్ బాబుని గెలిపించుకోవాల్సిన బాధ్యత నియోజకవర్గంలో అందరిపై ఉండాలని చీరాల నియోజకవర్గ పరిశీలకులు మురుగుడు హనుమంతరావు అన్నారు. శుక్రవారం స్థానిక పేరాలలోని గోలి సదాశివా కళ్యాణ మండపంలో చీరాల మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయ కన్వీనర్లు, గృహ సారథుల ఆత్మీయ సమావేశం నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ పరిశీలకులు మురుగుడు హనుమంతరావు మరియు శాసన సభ్యులు కరణం బలరామకష్ణ మూర్తి, జెసిఎస్ రీజనల్ కో-ఆర్డినేటర్ రవీంద్రరెడ్డి, చీరాల నియోజకవర్గ పరిశీకులు మురుగుడు హనుమంతరావు హాజరై మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం చేపట్టిన అన్ని కార్యక్రమాలను నియోజకవర్గంలో నిర్వహిస్తూ సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ గడప గడపకూ మన ప్రభుత్వం ఎంతో విజయవంతంగా చేసి పార్టీని ఎంతగానో బలోపేతం చేస్తున్న కరణం వెంకటేష్‌ను చీరాల ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు నాయకులు, కార్యకర్తలు అందరూ కృషి చేయాలని అన్నారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని మరలా ముఖ్యమంత్రిగా చీరాల నియోజకవర్గ శాసనసభ్యుడిగా కరణం వెంకటేష్‌లను అత్యధిక మెజారిటీతో గెలిపించటం కోసం మీరందరూ కలిసి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్లు బొనిగల జైసన్‌బాబు, సిఖాకొల్లి రామసుబ్బులు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లీ వైష్ణవి, మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్‌ఛార్జులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు మరియు వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో రక్తదానం

ప్రజాశక్తి-అద్దంకి

రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో నాగులపాడు గ్రామానికి చెందిన కరి సీతారావమ్మ రక్త హీనతతో బాధపడుతున్నందున, డాక్టర్ ఫణింద్రబాబు సలహా మేరకు, సీతారావమ్మ కుమారుడు కరి రామయ్య అభ్యర్థన మేరకు, మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు, రోటరీ సభ్యుడైన చుండూరి మురళీ సుధాకరరావు తన అసోసియేషన్ సభ్యులైన నాగసూరి బాలకృష్ణ, షేక్ షరీఫ్‌లతో ఓ పాజిటివ్ రక్తదానం చేయించారు. ఈ రక్త దానంతో ఇప్పటి వరకు 395 రక్తదానాలు చేశామని మురళీ సుధాకరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్ సందిరెడ్డి శ్రీనివాసరావు, సభ్యులు చప్పిడి వీరయ్య, షేక్ మహమ్మద్ రఫీ, ఉన్నం రాజేష్ పాల్గొన్నారు. రక్తదానం చేసిన ఇరువుర్ని డాక్టర్ ఫణీంద్రబాబు, రోటరీ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, సభ్యులు అభినందించారు.



తోపుడు బండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

8 మందికి తోపుడు బండ్లు పంపిణీ

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

రోటరీ క్లబ్ ఆఫ్ ఇంకొల్లు సెంట్రల్ ఆధ్వర్యంలో ఇంకొల్లు రోటరీ గంగ భవనం వద్ద 8 మంది లబ్ధిదారులకు రోటరీ చేయూత చక్రాలు (తోపుడు బండ్ల) పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ చేయూత చక్రాలను రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్-డక్కన్, రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి వారి ఆర్థిక సహకారంతో అందించామని క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు భవనం అంజిరెడ్డి, కరి కమలేశ్వరరావు తెలిపారు. ఈ అవకాశాన్ని కలుగజేసిన రోటరీ జిల్లా 3,150 గవర్నర్ తాళ్ల రాజశేఖరరెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ పోపూరి నాగేశ్వరరావులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తోపుడు బండ్లను అందజేయటం ద్వారా లబ్ధిదారులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వీలవుతుందన్నారు. పంపిణీ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి వంకాయలపాటి శ్రీమన్నారాయణ, డాక్టర్ ఆలా శ్రీకృష్ణమూర్తి, ఘంటా రాజగోపాలరావు, మద్దినేని హనుమంతరావు, పోపూరి రామమోహనరావు, సోమేపల్లి రామమోహనరావు, ఐఎంవి ప్రసాద్, చుండి సాంబశివరావు, షేక్ మస్తాన్ బాబా (హన్ను), గోరంట్ల నాగేశ్వరరావు, ఆలపాటి వెంకటేశ్వర్లు (నాని) తదితరులు పాల్గొన్నారు.

మంత్రి నాగార్జునపై వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి-భట్టిప్రోలు



కొల్లూరు మండలం చింతల్లాంకలో జరిగిన ఘటనపై గురువారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో కొందరు దళిత నాయకులు మంత్రి నాగార్జునపై చేసిన వ్యాఖ్యలను పలువురు వైసిపి నాయకులు ఖండించారు. శుక్రవారం స్థానిక మార్కెట్ యార్డులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సాగుచేసుకుంటున్న సొసైటీ భూములకు మంత్రి నాగార్జున చొరవతో పట్టాల మంజూరుకు ప్రభుత్వం చొరవ చూపిందని పేర్కొన్నారు. నిరంతరం అంబేద్కర్ వారసునిగా దళితుల అభ్యున్నతికి పాటు పడే మంత్రి నాగార్జునపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లలితకుమారి, సర్పంచ్ రవికిరణ్మయి చెన్నయ్య, ఎంపిటిసి తిరుపతిరావు, నాయకులు నీలా నాగరాజు, గడ్డం శ్రీనివాసరావు, యల్లమంద, అరుణ్‌శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

మీడియా సంస్థలపై దాడులు సరికాదు

- పత్రికా స్వేచ్ఛను కాపాడాలని కలెక్టరేట్ వద్ద ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా కమిటీ ధర్నా
- జర్నలిస్టులను అడ్డుకున్న పోలీసులు



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎపిడబ్ల్యుజెఎఫ్ నాయకులు, జర్నలిస్టులు

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్

బిబిసి మీడియా సంస్థపై బిజెపి ప్రభుత్వం ఐటి దాడులు చేయించటం సరికాదని, భావ ప్రకటన స్వేచ్ఛను కాపాడాలని ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు గొట్టిపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎస్‌వి. బ్రహ్మం డిమాండ్ చేశారు. బిబిసి మీడియా సంస్థ కార్యాలయాలపై ఐటి దాడులను ఖండిస్తూ ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు శుక్రవారం నిరసన, ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.భక్తవత్సలం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు గొట్టిపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ గుజరాత్ మారణ హోమంపై కథనం ప్రచురించిన బిబిసి మీడియా సంస్థలపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆదాయ పన్ను అధికారులతో దాడులు చేయించటం దారుణమన్నారు. ప్రశ్నించే గొంతుకలపై నిర్బంధాలు సరికాదన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. రాష్ట్రంలోనూ జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయన్నారు. అర్హులందరికీ అక్రిడిటేషన్లు, ఇళ్ళ స్థలాలు ఇవ్వాలన్నారు. కరోనా కారణంగా మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లాప్రధాన కార్యదర్శి ఎస్‌వి. బ్రహ్మం మాట్లాడుతూ భావ ప్రకటన స్వేచ్ఛను అణచివేయాలని బిజెపి ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. బిబిసి మీడియా సంస్థ స్వాతంత్ర్యం పూర్వం నుంచి ఉందన్నారు. గుజరాత్ మారణహోమం వాస్తవాలపై డాక్యుమెంటరీ ప్రసారం చేస్తే ఐటి దాడులు చేయటం సరికాదన్నారు. ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షుడు చుండూరి రంగారావు మాట్లాడుతూ వ్యవసాయ నల్ల చట్టాల రద్దు చేయాలని కోరుతూ రైతాంగం చారిత్రాత్మక పోరాటంలో రైతులపై పోలీసులను బిజెపి ప్రభుత్వం ఉసిగొలిపిందన్నారు. గుజరాత్ మారణహోమం వాస్తవాలు వెలికితీసిన బిబిసి సంస్థలపై దాడులు చేయటం సిగ్గుచేటని, ఇటువంటివి మానుకోవాలని హితవు పలికారు. జర్నలిస్టుల ధర్నాకు సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, తాతా సుబ్బారావు గుప్తా, ఎపిఇజెయు, ఆంధ్ర ఎడిటర్స్, జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు సంఘీభావం ప్రకటించారు.

జర్నలిస్టులను అడ్డుకున్న పోలీసులు

నిరసన అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చేందుకు వెళుతున్న ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా నాయకులు, జర్నలిస్టులను పోలీసులు అడ్డుకున్నారు. ఒంగోలు టుటౌన్ ఎస్ఐ కేవలం ఐదుగురు జర్నలిస్టులను మాత్రమే అనుమతిస్తామని చెప్పటంతో వాగ్వివాదం మొదలైంది. సిఐ రాఘవరావు సైతం ఇదే మాట చెప్పటంలో ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా నాయకులు, జర్నలిస్టులు కలెక్టరేట్ గేటు ముందు బైఠాయించి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలిచ్చారు. కొద్ది సేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అనంతరం ఒంగోలు డిఎస్‌పి యు.నాగరాజు యూనియన్ నేతలతో మాట్లాడి జర్నలిస్టులందరిని కలెక్టర్ వద్దకు తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా యూనియన్ నేతలు మాట్లాడుతూ వినతిపత్రం ఇస్తున్న జర్నలిస్టులను పోలీసులు అడ్డు కోవటం జిల్లాలో గత 30 ఏళ్ళలో ఎప్పుడు జరగలేదన్నారు. తమ హక్కులకు భంగం కలగటం, మీడియా సంస్థలపై దాడులు జరగటంతో దేశవ్యాప్త పిలుపులో భాగంగా తాము నిరసన చేపట్టామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. స్పందించిన కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ సమాచార లోపం కారణంగా ఈవిధంగా జరిగిందని, మరోసారి ఈవిధంగా జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం జర్నలిస్టులు కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ మలిక గర్గ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా నాయకులు భాస్కర్ రెడ్డి, కోశాధికారి ఎల్.రాజు, పి9 ఎమ్‌డి కిరణ్, ప్రజాశక్తి ఒంగోలు ఎడిషన్ మేనేజర్ ఎంఎల్‌వి. ప్రసాదరావు, జిల్లా నాయకులు వి.నాగేశ్వరరావు, వి.కోటయ్య, సిహెచ్.నరసింహారావు, ఎస్‌కె. హసన్, ఎస్. సురేష్ కుమార్, సీనియర్‌జర్నలిస్టులు డాక్టర్ నూకతోటి రవికుమార్, నూకతోటి శరత్‌బాబు, ఆంధ్ర ప్రభ బ్యూరో ఆర్.శ్రీనివాస నాయక్, భరత్, ఒ.వసంత కుమార్, ఎపి ఇజెయు రాష్ట్ర నాయకులు మేకపాటి మాల్యాద్రి జిల్లా అధ్యక్షులు కె.మల్లీశ్వరి,బొడ్డు శ్రీనివాసరావు, జజ్జర ఏడుకొండలరావు, జోగి శ్రీనివాసరావు, ఎ.విజయ్ కుమార్, జి. వెంకట్రావు, ఎన్.సాయి రెడ్డి, పల్లపు శేషు కుమార్. కంచర్ల శివకుమార్, మద్దిరాల సాంబశివరావు, షేక్ నజీర్, గడ్డం మారుతీ రావు, ఇ. శ్రీనివాసరావు, ఆంధ్ర ఎడిటర్స్, జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, పైనం సురేంద్ర కుమార్, బట్టు బాలాజి, పర్చూరి శ్రీనివాసరావు, ఎం.జమదగ్ని, పి.సునీల్, ఖాదర్ వలి, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

మిర్చి రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మిర్చి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని గురిజేపల్లి గ్రామంలో సాగులో ఉన్న మిర్చి తోటలను శుక్రవారం పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ మిర్చి పంట సాగు చేయడానికి ఎకరానికి రైతుకు రూ. 1.50 లక్షలు ఖర్చు అవుతుందని తెలిపారు. ఈ ఏడాది మిర్చి రైతులు తుఫాను, తెగుళ్లతో తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ఎకరాకు మూడు క్వింటాళ్లు దిగుబడి కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. దీంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారని చెప్పారు. నష్టపోయిన మిర్చి రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ ఖాసిం, కందుల కాశిరెడ్డి, ఎనిబెర ప్రసాద్ పాల్గొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీశైలం వచ్చి పోయే భక్తులకు రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సిఐ మారుతీకృష్ణ, ఎంపిడిఒ నాసర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఇస్కాన్ సంస్థ బలిజ సంఘం, వాల్మీకి సంఘం, తానచింతల గ్రామం, చీమకుర్తి, వివిధ సంఘాల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

వాలంటీర్లకు దుస్తులు పంపిణీ

చీమకుర్తి : శివరాత్రి పండుగ సందర్భంగా బూదవాడ పంచాయతీ పరిధిలోని వాలంటీర్లకు మాజీ ఎంపిపి, బూదవాడ ఉపసర్పంచి మేదరమెట్ల శ్రీనివాసులు తన సొంత నిధులతో దుస్తులు పంపిణీ చేశారు. యల్లననగర్,మర్రిచెట్లపాలెం,బూదవాడ గ్రామాలలోని 17మంది వాలంటీర్లకు శుక్రవారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి జంగ్రాజుపల్లి మరియమ్మ,గ్రామ కార్యదర్శి రవికుమార్, జంగ్రాజుపల్లి యాకోబు ,మాజీ ఎంపిటిసి పాల్గొన్నారు.

'కాఫీ విత్ కలెక్టర్'లో కేంద్ర పరిశీలకులు



కాఫీవిత్ కలెక్టర్ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర ఉన్నతాధికారులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఉన్నత లక్ష్యం ఏర్పాటు, చేరుకోవడానికి అందుబాటులో ఉన్న మార్గాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి వారిలో స్ఫూర్తి నింపేలా ప్రతి వారం కలెక్టర్ దినేష్ కుమార్ ప్రత్యేకంగా నిర్వహిస్తున్న "కాఫీ విత్ కలెక్టర్" కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ ఉన్నత ాధికారులు కూడా పాల్గొన్నారు. ఎస్పీ మల్లికగర్గ్ తో కలిసి శుక్రవారం తన బంగళాలో కలెక్టర్ నిర్వహించిన కార్యక్రమాన్ని వీరు ప్రత్యేకంగా వీక్షించారు. విద్యార్థులలో ఆకాంక్ష స్థాయిని పెంచి ఆ దిశగా ముందుకు సాగేలా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్ల, కళాశాలలలో ప్రతి శుక్రవారమూ "కెరీర్ గైడెన్స్" పేరుతో ప్రత్యేక తరగతులు బోధించేలా కలెక్టర్ గత ఏడాది చర్యలు చేపట్టారు. ఈ బాధ్యతలను ప్రత్యేక మెంటార్లకు అప్పగించారు. ఎంపిక చేసిన పాఠశాల, కళాశాలల విద్యార్థులతో ప్రతి వారం ప్రత్యేకంగా కలెక్టర్ కూడా కాఫీ విత్ కలెక్టర్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో వినూత్న కార్యక్రమాల అమలు కేటగిరీలో ప్రధానమంత్రి అవార్డుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం గత నెలలో ప్రతిపాదనలు కోరగా జిల్లాలో చేపడుతున్న ఈ కార్యక్రమాలపై మార్గదర్శిని ఎరుతో కలెక్టర్ ప్రతిపాదనలు సమర్పించారు. ఈ నెల 2న కలెక్టర్ ఢిల్లీ వెళ్లి వీటికి సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. దీనితో స్పాట్ అధ్యయనం చేయడానికి కేంద్ర ప్రభుత్వ వ్యయ విభాగం డైరెక్టర్ ఆర్.కె. తాలుకార్, ఆహార, పౌర సరఫరాల శాఖ డిప్యూటీ సెక్రటరీ సీతారామ్ మీనా పరిశీలన కోసం జిల్లాకు వచ్చారు. గురువారం వీరు చీమకుర్తిలోని గురుకులం, పొదిలిలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీ, ఒంగోలులోని బాలికల హాస్టల్, శుక్రవారం బిట్రగుంటలోని కెజిబివి, జరుగుమల్లిలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌ను సందర్శించి మార్గదర్శిని కార్యక్రమాలు అమలవుతున్న తీరుపై విద్యార్థులు, ఉపాధ్యాయులు, కెరీర్ గైడెన్స్ మెంటార్లతో ప్రత్యేకంగా సంభాషించారు. పరిషత్ విద్యాధికారి సామా సుబ్బారావు వీరి పర్యటనలో లైజనింగ్ ఆఫీసర్ గా వ్యవహరించారు. అనంతరం కలెక్టర్ బంగళాలో కాఫీ విత్ కలెక్టర్ కార్యక్రమంలో ఈ పరిశీలకులు పాల్గొని ప్రత్యక్షంగా వీక్షించి సంతోషం వ్యక్తం చేశారు. సివిల్ సర్వీసు, పోలీసు ఉన్నతాధికారుల స్థాయికి చేరడంలో తాము చేసిన ప్రయత్నం, సమయం సద్వినియోగం చేసుకునే తీరును కలెక్టర్, ఎస్పీ ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పొదిలి ప్రభుత్వ జూనియర్ కాలేజీ, కనిగిరి మండలం కొత్త ఏరువారుపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్, ముండ్లమూరు ఎపి మోడల్ స్కూల్, సంతనూతలపాడు ఎపి రెసిడెన్షియల్ స్కూల్, కొత్తపట్నం కెజిబివి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పరిషత్ విద్యాధికారి సామా సుబ్బారావు, కాఫీ విత్ కలెక్టర్ కార్యక్రమ సమన్వయకర్త కొండారెడ్డి, విద్యాశాఖ అధికారులు తదితరులు భాగస్వాములయ్యారు.

బాలికలు అన్ని రంగాలలో రాణించాలి : డిఇఒ

ప్రజాశక్తి-పొదిలి

బాలికలు అన్ని రంగాలలో రాణించాలని డిఇఒ రమేష్ తెలిపారు. పొదిలి పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా డిఇఒ విద్యార్థినులతో మాట్లాడారు. ప్రతి విద్యార్థి తమ లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి, పట్టుదలతో చదవాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. తొలుత డిఇఒకు ఎంఇఒ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వారం రోజుల్లో సర్జరీలు పూర్తి

డాక్టర్ ఎం.భగవాన్ నాయక్



మాట్లాడుతున్న డాక్టర్ భగవాన్ నాయక్

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్

కుష్టు రోగులలో గుర్తించిన డిఫామిటీ సరి చేసే శస్త్ర చికిత్సలు వారం రోజులలో పూర్తి చేస్తామని ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.భగవాన్ నాయక్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో కుష్టు రోగులకు శుక్రవారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 100 మంది కుష్టు రోగులను పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ భగవాన్ నాయక్ మాట్లాడుతూ సుమారు 15 మంది రోగులలో డిఫామిటీస్ గుర్తించి వారిని హాస్పిటల్ లో అడ్మిట్ చేసుకొని డిఫామిటీ సరిచేసే విధంగా శస్త్ర చికిత్సలు చేయడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. వారం లోపు శస్త్రచికిత్సలు కూడా పూర్తిచేసేవిధంగా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రోగులకు రేడియాలజీ టెక్నీషియన్ వినోద్ అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ సుధాకర్, చర్మవ్యాధుల విభాగం డాక్టర్లు డాక్టర్ బి. బాలాజీ నాయక్, డాక్టర్ శైలజ, డాక్టర్ చెంచయ్య, సర్జరీ విభాగం వైద్యులు డాక్టర్ అమతవల్లి, డాక్టర్ గిద్యోను , ప్లాస్టిక్ సర్జరీ డాక్టర్ ఎన్.స్ఫూర్తి , జిల్లా కుష్టు నియంత్రణ అధికారి డాక్టర్ సురేష్, డిపిఎంలు, ఎపిఎంలు పాల్గొన్నారు.